VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

విశాలాంధ్ర

70 2978

సంపుటి 19 సంచిక 15] విజయవాడ 3—4—1969 గురువారం [6 పేజీలు 12 పై.

గౌతమి పంపులు
ప్రతిమా నీటి సమృద్ధిని తెచ్చుకోండి
సౌందర్య ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా యివ్వాలి

తెలంగాణా వ్యక్తి ముఖ్యమంత్రిగా కొత్తమంత్రివర్గం ఏర్పరచాలని భారత కమ్యూనిస్టుపార్టీ డిమాండ్

ప్రధానికి శ్రీ చంద్రరాజేశ్వరరావు ప్రభృతుల మెమోరాండం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా చెయ్యాలనీ, తెలంగాణాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా కొత్త మంత్రివర్గం ఏర్పడాలనీ భారత కమ్యూనిస్టుపార్టీ నేడు డిమాండ్ చేసింది.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి భారత కమ్యూనిస్టు పార్టీ నేడు సమర్పించిన మెమొరాండంలో తెలంగాణాలో పరిస్థితులు నానాటికీ దిగజారుతున్నాయనీ, కేంద్ర ప్రభుత్వం సత్వర సమగ్ర పరిష్కార మార్గంద్వారా పరిస్థితులను అదుపు చెయ్యకపోయినట్లయితే అవి ప్రమాదకరంగా పరిణమించవచ్చుననీ హెచ్చరించింది.

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు, రాజ్యసభ కమ్యూనిస్టు వర్గ నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా, ఆంధ్ర కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి, శ్రీ వై. ఈశ్వరరెడ్డి ఆ మెమొరాండంపై సంతకాలు చేశారు.

తెలంగాణా రక్షణలకు హామీ యిచ్చే రాష్ట్రాన్ని రద్దుచేయాలని యిటీవల వచ్చిన సుప్రీం కోర్టు తీర్పు వలిగా పరిస్థితి మరింత విషమించిందని ఆ మెమొరాండం పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ సంస్థానం సమయంలో ఉత్తర ప్రాంతాల నాయకులూ చేసుకున్న పెద్ద మనుషుల ఒప్పందాన్ని దరిమిలా ఏర్పడిన ప్రతి కాంగ్రెస్ మంత్రివర్గమూ భగ్నం చేసింది. తెలంగాణా వాసుల్లో ప్రబలంగా ఉన్న అసంతృప్తికి యిదే మూలకారణం అని మెమొరాండం పేర్కొంది.

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం తెలంగాణా ప్రజల విశ్వాసాన్నే కాకుండా, ఆంధ్ర ప్రాంత ప్రజల విశ్వాసాన్ని కూడ కోల్పోయిందనీ, తెలంగాణా ప్రజల దృష్టిలో తమకు జరిగిన అన్యాయాలన్నింటికీ ముఖ్యమంత్రి ప్రధానంగా తయారయ్యాడని కూడా మెమొరాండం తెలియజేసింది.

తెలంగాణావాని ముఖ్యమంత్రిగా కొత్త మంత్రివర్గం ఏర్పడాలన్న తమ సూచనను, యీ ప్రభుపర్య ఉద్రిక్త పరిస్థితి వల్ల రక్షణ, తెలంగాణా రక్షణల అమలుపరచడం, తెలంగాణా రక్షణల అమలుపరచడానికి సమర్థవంతమైన వాతావరణాన్ని సృష్టించగలగడమే కారణమని కమ్యూనిస్టు నాయకులు తమ మెమొరాండంలో పేర్కొన్నారు.

బ్రహ్మానందరెడ్డి రాజీనామా కు మధులిమాయె డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

తెలంగాణా సమస్యా పరిష్కారానికీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆయన మంత్రివర్గం రాజీనామా చేయాలని ఎస్ ఎస్.పి. సభ్యుడు శ్రీ మధులిమాయె డిమాండ్ చేశారు.

హైదరాబాదు నుండి వచ్చిన వెంటనే ఒక ప్రకటన చేస్తూ తెలంగాణా రక్షణలను అమలు పరచుటకు రాజ్యాంగ బద్ధమైన హామీలు నిస్తామన్నారు.

తెలంగాణా గ్రామ వలంటీర్ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఏప్రిల్ 6 న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణా గ్రామ వలంటీర్ కార్యవర్గ సంఘ కార్యవర్గ విస్తృత సమావేశంలో భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి చర్చలు జరుగుతాయని ప్రధాన కార్యదర్శి తెలియజేస్తున్నారు.

బ్రహ్మానందరెడ్డి రాజీనామా డిమాండ్‌కు చావన్ తిరస్కృతి

లోక్‌సభనుండి వామపక్ష పార్టీల వాకౌట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిమంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసేందుకు హోంశాఖా మంత్రి శ్రీ వై. బి. చావన్ తిరస్కరించారు.

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడంవలన ఉపయోగం వుండదని ఆయన అన్నారు. తెలంగాణా ప్రాంతంలో ప్రత్యేక పరిశీలన జరిపేందుకు పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయడంవలన ఎక్కువ ఉపయోగం వుంటుందని కేంద్ర ప్రభుత్వం భావించడం లేదని శ్రీ చావన్ అన్నారు.

పార్లమెంటరీకమిటీ అవసరమని భావించినట్లయితే స్పీకర్ శ్రీ సంజీవరెడ్డికి పూర్తి సహకారాన్నివ్వడం జరుగుతుందని తెలియచేశారు.

పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుపై తుది నిర్ణయం శ్రీ సంజీవరెడ్డికే వదలివేయడం జరుగుతుందని అన్నారు. ఈ విషయమై ప్రభుత్వమే నిర్ణయం చేయాలని కమ్యూనిస్టు యస్. యస్. పి., పి. యస్. పి. సభ్యులు డిమాండ్ చేశారు. అందుకు శ్రీ చావన్ నిరాకరించినందుకు నిరసనగా సభ్యులు వాకౌటు చేశారు.

తెలంగాణా హామీలు అమలు పరచాలి

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు భంగంకలిగించే విచ్ఛిన్న శక్తులకు వ్యతిరేకంగా సమీకృతం అవవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నేడు రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర ఐక్యతను సమగ్రతను కాపాడేందుకు అవసరమైన నిర్దిష్ట చర్యలు తీసుకునేందుకు ఏప్రిల్ 22 23 తేదీలలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయాలని కార్యవర్గం నిర్ణయించింది.

ప్రస్తుత పరిస్థితిలో పార్టీ క్రమశిక్షణ అతి అవసరమని క్రమశిక్షణను నెలకొల్పేందుకు అవసరమయిన చర్యలను తీసుకోవాలని కూడ నిర్ణయించారు.

తెలంగాణా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరిచేందుకు అవసరమయిన చర్యలను తీసుకోవలసిందిగా కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రాజకీయ స్థాయిలో ఎటువంటి ఆందోళనలు జరిగినప్పటికీ శాంతి భద్రతలు కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని కార్యవర్గం పేర్కొన్నది. సామాన్య పౌరులకు సంతృప్తికరంగా ప్రభుత్వం తన ప్రాథమిక బాధ్యతలను నిర్వర్తించాలి. రాష్ట్ర సమగ్రతను, ఐక్యతను కాపాడేందుకు ప్రజలు దృఢచిత్తంతో వుండవలసిన అవసరంవున్నది యిందుకుగాను దాక్టర్లు, లాయర్లు, మేధావులు యింకా యితర వర్గాల ప్రజలు కృషి చేయాలని కార్యవర్గం విజ్ఞప్తిచేసింది

బర్తరఫ్ జరగకపోతే ఈ నెల 10 వ తేదీ నుండి ప్రత్యక్ష ఉద్యమం

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 2

శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని వెన్వెంటనే బర్తరఫ్ చెయ్యాలనీ, అలా చెయ్యకపోతే యీ నెల 10వ తేదీనుండి ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటామనీ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ నేడు హెచ్చరిక చేసింది.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. సుధాకర్‌రెడ్డి నేడు విడుదల చేసిన ప్రకటనలో యింకా యిలావుంది:

రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులను సమగ్రంగా సింహావలోకనం చేసిన మీదట, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం కొనసాగటమే రాష్ట్రంలో పరిస్థితి క్షణక్షణం దిగజారటానికి కారణమని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అభిప్రాయపడుతోంది. ప్రజలలో విశ్వాసాన్ని తిరిగి నెలకొల్పటంలో ముఖ్యమంత్రి విఫలురయ్యారు. రాష్ట్ర సమైక్యతను కాపాడటానికి బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం బర్తరఫ్ ఏకైక మార్గమని మేము దృఢంగా విశ్వసిస్తున్నాం.

శ్రీ బ్రహ్మానందరెడ్డి యీ నెల 9 లోగా తన పదవినుండి వైదొలగక పోయినట్లయితే ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ యీ నెల 10 వ తేదీనుండి ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటుంది.

కొందరు తెలంగాణా శాసనసభ్యుల ప్రకటన

ప్రత్యేక తెలంగాణాకు అనుకూలంగా

హైదరాబాద్, ఏప్రిల్ 2

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని శాసనసభలోని తెలంగాణాకు చెందిన 7 గురు కాంగ్రెస్ సభ్యులు, మరొక ఇండిపెండెంట్ శాసనసభ్యుడు ప్రకటించారు.

పరస్పర అనుమానాలతో రెండుప్రాంతాలు విడిపోయిండే కంటే స్నేహితులుగా విడిపోవటమే మంచిదని వారు పత్రికా విలేకరులతో అన్నారు.

ముల్కీ నిబంధనల విషయంలో సుప్రీం కోర్టు తీర్పు తమ నమ్మకాన్ని బలపరచిందన్నారు. రాబోవు కొంచె రోజులలో మరి కొంతమంది శాసనసభ్యులు తమతో చేరగలరని అన్నారు. ఈ సమస్యకు సత్వర పరిష్కారం కనుగొనుటలో సహాయం చేయవలసిందిగా తోటి శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగబద్ధమైన రక్షణలు కల్పించుటకంటె, తెలంగాణాకు ప్రత్యేక ప్రతిపత్తి కలుగజేసేకంటె, ప్రత్యేక రాష్ట్రంగా చేయుట సులభమని వారు అన్నారు.

శాసనసభ సభ్యులైన శ్రీయుతులు కె. అచ్యుతరెడ్డి, నరసింగరావు, యం. మావిక్‌రావు, రాజారామ్, హనీఫ్, టి. అంజయ్య, శాసనమండలికి సభ్యుడు శ్రీ సుధాకర్ ప్రత్యేక తెలంగాణా కావాలని ప్రకటించారు.

మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేయక పోతే ప్రత్యక్ష కార్యాచరణ

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఈ నెల 7వ తేదీలోగా బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చెయ్యకపోయినట్లయితే, ఏప్రిల్ 8 నుండి ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటామని నేడొక ప్రకటలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం హెచ్చరించింది.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం ప్రకటనలో యింకా యిలా వుంది:

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతమున్న కాంగ్రెసు ప్రభుత్వం రాజీనామా చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి మార్చి 24 వ తేదీన చేసిన ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది. ఒకవంక ప్రజలలో అంతకంతకు అశాంతిపెరిగిపోయి, పరిస్థితులరోజు రోజుకు దిగజారుతూవుండగా శ్రీ బ్రహ్మానందరెడ్డి మాత్రం ఏదోవిధంగా తన పదవిని కాపాడుకోవాలని శతవిధాల ప్రాకులాడుతున్నట్లు కనిపిస్తోంది. తెలంగాణా ప్రజల కొనగబడిన హామీలను వదులనగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు పదే పదే భంగం చేసినదానికి యీనాడు శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆయన మంత్రివర్గమూ చిహ్నాయమయారు. ఈ మంత్రివర్గం యిలాగే కొనసాగటం ప్రజలు రెచ్చిపోవడానికీ, మా రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చెయ్యగోరే శక్తులను బలపరచటానికే తోడ్పడుతుంది.

తెలంగాణా సమస్యా పరిష్కారానికీ, ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ముందు గా యీ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చెయ్యడం అత్యవసరం. అందుచేతనే, ఆంధ్రప్రదేశ్ సమైక్యతను హృదయపూర్వకంగా కోరు నేవారందరూ యీ ప్రభుత్వం రాజీనామా యివ్వాలని కోరుకుంటున్నారు.

పదవుల ఈడిమాండ్‌ను పరిగణనలోనికి తీసుకోకుండా మంత్రివర్గం నిగ్గు విడచి పదవులను పట్టుకొని ప్రాకులాడుతోంది. అందుచేత యీ ప్రభుత్వాన్ని వెన్వెంటనే బర్తరఫ్ చెయ్యాలని మేము కోరుతున్నాం.

ఈ నెల 7వ తేదీలోగా రాష్ట్ర మంత్రివర్గాన్ని బర్తరఫ్ చెయ్యకపోయినట్లయితే, బర్తరఫ్ జరిగేవరకూ మా పార్టీ యీ నెల 8 వ తేదీనుండి విస్తృత ప్రత్యక్ష కార్యాచరణ ప్రారంభించాలని మా పార్టీ తీర్మానించింది.

భారత విమాన దళాధిపతిగా శ్రీ పి. సి. లాల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఎయిర్ మార్షల్ అర్జన్‌సింగ్ స్థానంలో జూలై 15 నుండి ఎయిర్ మార్షల్ పి. సి. లాల్ భారత విమాన దళాధిపతిగా పదవిని స్వీకరిస్తారని అధికార పూర్వకంగా నేడిక్కడ ప్రకటించబడింది

ఎయిర్ మార్షల్ అర్జన్‌సింగ్ జూలై 15న రిటైరవుతున్నారు.

రాష్ట్రపతికి రాజశేఖర్ టెలిగ్రాం

హైదరాబాద్, ఏప్రిల్ 2

శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన గల ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, రాష్ట్రపతికి పంపిన ఒక టెలిగ్రాంలో నేడు విజ్ఞప్తి చేశారు. టెలిగ్రాం కాపీలను ఉపరాష్ట్రపతికి, ప్రధానికి, హోం మంత్రికి, లోక్‌సభ స్పీకరుకు, భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీచంద్ర రాజేశ్వరరావుకు పంపారు.

తంతి హూక్తి పాఠం యిలా వుంది:

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం కొనసాగింపు ప్రజలను రెచ్చగొట్టడానికి మూలకారణంగా పరిణమించి పరిస్థితులు విషమించటానికి దారి తీస్తోంది. తెలంగాణా సమస్య పరిష్కారమై, ఆంధ్ర రాష్ట్ర సమైక్యత కాపాడబడటానికి అవసరమైన వాతావరణ ఏర్పడటానికీ, ప్రజల్లో విశ్వాసం నెలకొనటానికీ హృదయపూర్వకంగా ప్రస్తుత మంత్రివర్గం బర్తరఫ్ చెయ్యబడాలి.

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని మూడు రోజుల్లోగా బర్తరఫ్ చెయ్యకపోయినట్లయితే భారత కమ్యూనిస్టుపార్టీ ఏప్రిల్ 8 నుండి ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటుంది.

ఆందోళనవల్ల ఆర్. టి. సి.కి కోటి రూపాయలు నష్టం

650 బస్సులు ధ్వంసం : 8 పూర్తిగా దగ్ధమైనట్లు చైర్మన్ వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 2

రాష్ట్రంలో ఆందోళన మూలంగా జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఆర్. టి. సి. బస్సులకు రు. 5½ లక్షలు నష్టం జరిగిందని ఎ. పి. యస్. ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ ఎస్. ఎ. అయ్యంగార్ నేడు యిక్కడ ఒక పత్రికా సమావేశంలో వెల్లడించారు.

ఈ మూడు నెలల్లో మామూలుగా ఆర్. టి. సి. రు. 6 కోట్ల 5 లక్షలు సంపాదిస్తూ వుండేది. అయితే ఈ సంవత్సరం ఆదాయం రు. 5 కోట్ల 5 లక్షలకు పడిపోయింది. అంటే ఈ మూడు నెలల్లో ఒక కోటి రూపాయల ఆదాయం పడిపోయిందని ఆయన అన్నారు.

ఆందోళన ఉధృతి ఎంత తీవ్రంగావున్నా డ్రైవర్లు, కండక్టర్లు, నిర్వహణ సిబ్బంది ధైర్యంతో బస్సులను నడిపినందుకు మేనేజ్‌మెంట్ సిబ్బంది సేవను కొనియాడింది చైర్మన్ అన్నారు.

అందోళనలో 650 బస్సులకు నష్టం కలిగింది వీటిలో 8 బస్సులు పూర్తిగా ఎనికి రాయండా దగ్ధమైనాయి.

ఇందులో 6 బస్సులు తెలంగాణా ప్రాంతంలోనూ రెండు కోస్తా జిల్లాలలోనూ తగలబెట్టారు. అని ఆయన అన్నారు.

650 బస్సులలో ఏ ప్రాంతంలో ఎన్ని బస్సులు నష్టపోయాయో తెలుపాల్సిందిగా చైర్మన్‌ను స్రష్టించగా యింకా వివరాల్కి వెళ్లదలచినట్లయితే అనవసరమైన దురభిప్రాయాలు కలుగుతాయని ఆయన అన్నారు.

100 బస్సులకు హైదరాబాదు నగరంలోనే నష్టం జరిగిందనీ, తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ బస్సులకు నష్టం జరిగిందని ఆయన చెప్పారు.

కార్పొరేషన్ రాష్ట్రంలో మొత్తం 2,300 బస్సులను నడుపుతున్నది. అంటనగరాలలో 870 బస్సులు నడుపుతున్నాం. ఈ లెక్కల ప్రకారం రాష్ట్రంలో నడిపే బస్సులలో 20 శాతం, అంట నగరాలలో నడిపే బస్సులలో 30 శాతం నష్టపోయాయని ఆయన అన్నారు.

కొత్త బస్సులను కొనడం ఆంధ్ర ప్రాంతంలో నడిపి అవి పాతబడ్డ తరువాత తెలంగాణా ప్రాంతంలో నడుపుతున్నారని ఒకరు ప్రశ్నించగా అది సరియైంది కాదని అన్నారు.

తెలంగాణా ప్రాంతానికి "లేలాండ్" బస్సులు, ఆంధ్రకు "బెంజ్" బస్సులు వంపుతున్నాం. వీటిని మార్చవలసి వచ్చినపుడు కూడా ఆయా ప్రాంతాలకు కేటాయించిన బస్సులనే వంపుతున్నాం అని ఆయన చెప్పారు.

బస్సులకు యింతనష్టం జరిగినా, ఆదాయం పడిపోయినా 1967-68కన్నా 1968-69లో కార్పొరేషన్ ఆర్థిక పరిస్థితిబాగా వున్నదనీ ఈ నష్టాలు జరగని పక్షంలో ఆర్థిక పరిస్థితి ఇంకా బాగా వుండేదని ఆయన అన్నాడు.

ఆందోళన సందర్భంగా 25 మంది ఆర్. టి. సి. సిబ్బంది అనగా డ్రైవర్లు, కండక్టర్లు గాయపడ్డారని అందులో 8 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయని శ్రీ అయ్యంగార్ అన్నారు.

అణు విద్యుత్ కేంద్ర పరికరాలు స్వయంగా తయారీ

జైపూర్, ఏప్రిల్ 2

రాజస్థాన్‌లో నిర్మిస్తున్న రావత్ ప్రతాప్ సాగర్ అణు విద్యుత్ కేంద్రం రెండవ విభాగానికి కావలసిన అణు పరికరాలు ప్రత్యేకమైన కొన్ని విడిభాగాలు భారతదేశంలోనే వుత్పత్తి చేయవచ్చునని ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు శ్రీ హన్మంతరావు తెలియజేశారు.

మొదట విభాగం నిర్మాణ దశలో ప్రాజెక్టు అధికారులు విడిభాగాలకు నాణ్యతా ప్రమాణాలను నిర్ణయించారని ప్రస్తుతం దేశంలోని పబ్లిక్, ప్రయివేటురంగ పరిశ్రమలు ఆమేరకు విడిభాగాలను ఉత్పత్తిచేయగలవని అన్నారు.

కెనడా అందజేసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వుపయోగించుకొని, స్వదేశీ నిపుణులు వీలైనన్ని విడి భాగాలు తయారుచేయుటకు విశేషమైన కృషిచేస్తున్నారు. అందువల్ల ముడిసరుకులపై కల్పరం అణు కేంద్రానికి కావలసిన విడిభాగాలలో 80 శాతం భారతదేశంలోనే వుత్పత్తి చేయగలమన్నారు.

దేశంలో వివిధ ప్రాంతాలలో జరిపిన పరిశోధనలవల్ల భారత సాంకేతిక నిపుణులు అనవరమైన అనుభవాన్ని సంపాదించారు. ట్రాంబేయూనిట్ నిర్మించేటప్పుడు భారతీయ నిపుణులు అనేక విజయాలను సాధించారని, అందువల్ల వివిధ రంగాలలో ప్రవేశించుటకు వీలైందన్నారు. మామూలు విద్యుత్ శక్తి కంటే, అణువిద్యుత్ శక్తి ద్వారా పరిశ్రమలు అధికలాభాలు పొందగల వన్నారు.

అణువిద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

బొంబాయి, ఏప్రిల్ 2

బొంబాయికి ఉత్తరంగా 100 కిలోమీటర్ల దూరంలో నున్న తారాపూర్ అణువిద్యుత్ కేంద్రం గతరాత్రి 8 గం. 15 ని. లకు విద్యుత్ శక్తి ఉత్పత్తిని ప్రారంభించడంతో భారతదేశం అణువిద్యుత్ శకంలో అడుగు పెట్టింది.

మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు విద్యుత్ శక్తి సరఫరా అవుతున్నట్లు వార్తలందాయని ప్రాజెక్టు అధికారి శ్రీ యం. యన్. చక్రవర్తి పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

ఈ కేంద్రం నిన్న 15 వేల కిలోవాట్ల విద్యుత్తును వుత్పత్తి చేసిందని, అందులో 10 వేల కిలోవాట్ల ప్రాజెక్టు వినియోగించుకున్నదని, తక్కిన 5 వేల కిలోవాట్లను, రెండు రాష్ట్రాలకు సరఫరాచేయడం జరిగిందని ఆయన వివరించారు. ప్రయోగాత్మకంగా నిన్న విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలకు మామూలుగా విద్యుత్శక్తిని సరఫరా చేస్తామన్నారు.

భారతదేశంలో ఇది మొదటి అణువిద్యుత్ కేంద్రమని. నిర్ణీత కాలంకంటె ఒక నెల ముందుగానే ప్రాజెక్టును పూర్తిచేయ గలిగామని అన్నారు. ప్రాజెక్టు పూర్తిగా నడిచే సే 409 మెగావాట్ల విద్యుత్శక్తి వుత్పత్తి అవుతూందన్నారు.

రాజ్యాంగ సవరణ బిల్లు ఉపసంహరణకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

అస్సాం రాష్ట్రంలోని కొండ ప్రాంతాలకు సంబంధించి స్వయం ప్రతిపత్తిగల కొండ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ 22 వ సవరణ బిల్లును ఉపసంహరించుకునేందుకు నేడు హోంశాఖ మంత్రి శ్రీ చావన్‌కు లోక్‌సభ అనుమతించింది

బిల్లును ఉపసంహరించుకునేందుకు వీలుగా సభ నిబంధనలను సడలించటం జరిగింది.

ప్రస్తుత సమావేశంలో ప్రభుత్వం తిరిగి ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు వీలుగా ఈ బిల్లును ఉపసంహరించటం జరిగింది. అవసరమైన మెజారిటీ రానందువలన గతంలో ఈ బిల్లు అగిపోయింది.

బిల్లును ఉపసంహరించుకునేందుకు వీలుగా సభ నిబంధనలను వస్పెండ్ చేయాలని కోరుతూ శ్రీ చావన్ ఒక ప్రతిపాదనను ప్రతిపాదించాడు. ఇందుకు శ్రీ కె. యల్. గుప్తా, (జనసంఘ్), ప్రకాశ్‌వీర్ శాస్త్రి, మధులిమాయే (యస్. యస్. పి.)లు అభ్యంతరం చెప్పారు.

ప్రతిపాదనకుముందుగా స్పీకర్ అనుమతి పొందాలని వారు డిమాండ్ చేశారు. స్పీకర్ శ్రీ వంజీవరెడ్డి జోక్యం చేసుకుని సభ కార్యక్రమాల నిర్వహణ సలహా కమిటీ సూచన మేరకు ప్రతిపాదన చేసేందుకు నిన్ననే శ్రీ చావన్‌కు అనుమతిని యిచ్చానని అన్నారు.

చైనా కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభ

హాంకాంగ్, ఏప్రిల్ 2

10 సంవత్సరాల తరువాత చైనా కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభ నిన్న ప్రారంభమైంది.

8 వ మహాసభ జరిగిన అనంతరం సోవియట్ వ్యతిరేక ప్రచారం, సాంస్కృతిక విప్లవపరిధుల మయింది

సమావేశానికి హాజరై అధ్యక్షత వహించారని సభకు 1500 పైగా ప్రతినిధులు వచ్చారని అందులో రెడ్‌గార్డులకు ప్రాతినిధ్యం వున్నదని పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

మావో వారసుడని చెప్పబడుతున్న ఉపాధ్యక్షుడు లిన్‌పియావో సాంస్కృతి విప్లవం వల్ల సాధించిన ఫలితాలు, జాతీయ అంతర్జాతీయ పరిణామాలను నివేదికలో సమీక్షించారు.

ఎ జెండాలో కొత్త కేంద్ర కమిటీ ఎన్నికవుంది. ప్రస్తుత కమిటీ 1956లో 8 వ కాంగ్రెస్ జరిగినప్పుడు ఏర్పడింది. 1958లో ఒకసారికాదిసేవుమాత్రంఇదిసమావేశమైంది.

పార్టీ నిబంధనావళి ప్రకారం ప్రతి ఐదేండ్ల కొకసారి మహాసభ జరిగి తీరాలి. అయితే పార్టీ నాయకత్వంలో వున్న తీవ్ర భిన్నాభిప్రాయాల మూలంగా ఈ జాప్యం జరిగింది.

అధ్యక్ష వర్గానికి 176 మంది ఎన్నికైనారు. మహాసభ ఉపాధ్యక్షులలో లిన్‌పియావో, ప్రధాన కార్యదర్శిగా చౌ-ఎన్-లై ఎన్నికైనారు.

మావో చేసిన అధ్యక్ష ప్రసంగం వివరాలు విడుదల కాలేదు.

నిన్నటి సమావేశం అనంతరం విడుదలైన ఒక ప్రకటనలో మావో 'సాంస్కృతిక విప్లవం'పైన విజయం సాధించిందని అన్నట్లు తెలియజేయబడింది. మావో అధ్యక్షుడు లీ.షావ్-చీని పెట్టుబడిదారులకు బానిసవేసే వాడు" అని మావో వర్గీయులు అంటున్నారు.

చైనా ఆమోదం?

సరిహద్దు వివాదాలపై మాస్కో ప్రతిపాదనలకు

మాస్కో, ఏప్రిల్ 1

సరిహద్దు వివాదాల ఎరిష్కారానికి సోవియట్ ప్రతిపాదనలను చైనా ఆమోదించినట్లు వచ్చిన వార్తలను ఇక్కడి చైనా దౌత్య కార్యాలయం, ధృవపరచలేదనగాని, నిరాకరించలేదనగాని జరుగలేదు.

ప్రస్తుతానికి అధికార సమాచారం లేదు అని దౌత్యప్రతినిధి ఒకవారు వెల్లడించారు సోవియట్ ప్రతిపాదనలను పెకింగ్ ఎరికీలించలేదని ఆయనఅన్నాడు.

రాజస్థాన్ శాసనసభ నాయిదా

ప్రతిష్టంభన పరిష్కార ప్రయత్నాలు

జయపూర్, ఏప్రిల్ 2

ప్రతిపక్షాలు చేస్తున్న ధర్నావలన ఏర్పడిన ప్రతిష్టంభ నను పరిష్కరించే నిమిత్తం, ప్రభుత్వం, ప్రతిపక్షాలతో చర్చలు జరపటానికి శాసనసభను గంటపాటు రాజస్థాన్ శాసనసభస్పీకర్ ఈరోజు నాయిదావేశారు

ప్రతిపక్షాలు ధర్నాను విరమించి శాసనసభ కార్యకలాపాలలో పాల్గొనవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా, సభాపతి శ్రీ ఆచార్య విజ్ఞప్తి చేశారు.

ఓడిన 14 మంది మంత్రులకు కేంద్రంచే పునరావాసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

1967 సార్వత్రికఎన్నికల్లోఓడిపోయిన 14 మంది మాజీ కేంద్ర మంత్రులను ఉపమంత్రులను, విదేశాల్లో రాయబారులుగా, ప్రభుత్వరంగం పరిశ్రమల అధ్యక్షులుగా నియమించటం జరిగింది

గత వారం ఇండిపెండెంట్ సభ్యులు వేసిన ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలను నేను రాజ్యసభ ముందు వుంచాను

మాజీ మంత్రులు శ్రీయుతులురాజబహదూర్, ఎ. యం. థామస్, బి. వి. అలగేశన్, పి. యస్. సన్కర్‌లు విదేశాల్లో కొత్త అధికారులుగానియమిస్తున్నారు ప్రస్తుతం వారు నెలకు 2500 నుండి 3500 రూపాయల వరకు వేతనంగా పొందుతున్నారు. వేతనం కాక యింకా యితర అలవెన్సులు దౌత్య సౌకర్యాలు కూడా వారికి లభిస్తాయి.

మాజీ ఉపమంత్రి శ్రీ షాన్‌వాజ్‌ఖాన్ అహార కార్పొరేషన్ అధ్యక్షులుగా రు. 2 500 వేతనాన్ని తీసుకుంటున్నారు.

మరో మాజీ మంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ కొచ్చిన్ రిఫైనరీ కార్మాగారం అధ్యక్షులుగా గౌరవ హోదాతో ఎనిమిదేస్తున్నారు.

మరో మంత్రి శ్రీమతి మరగతం చంద్రశేఖర్ మైనారిటీధనాల కమిషన్ చైర్మన్ పనిచేస్తున్నారు. శ్రీమతి చంద్రశేఖర్ నెలకు రు. 2 250 వేతనంగా పొందుతున్నారు.

మరికొంతమంది మంత్రులు శ్రీయుతులు విభినార్‌మిశ్రా, డాక్టర్ మోనోమోహన్ దాసు, డాక్టర్ బి. పి. కెస్కర్ మనూభాయి షా ప్రభుత్వరంగ పరిశ్రమల అధ్యక్షులుగా వుంటున్నారు. వారు కొంత గౌరవ వేతనాన్ని, రోజువారి, ప్రయాణ అలవెన్సులను తీసుకుంటున్నారు.

మాజీ ఆహార శాఖా మంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం ఎయిరోనాటిక్స్ కమిటి అధ్యక్షులుగా వుంటున్నారు. ఆయన మొత్తంగా నెలకు 800 రూపాయలను పొందుతున్నారు

మరో మాజీ మంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ కొచ్చిన్ రిఫైనరీ కార్మాగారం అధ్యక్షులుగా గౌరవ హోదాతో ఎనిమిదేస్తున్నారు.

పురీ శంకరాచార్యపై చట్టరీత్యా చర్య

అస్పృశ్యతను సమర్థించినందుకు లోక్‌సభలో హోంమంత్రి చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

అంటరానితనాన్ని పూరీ శంకరాచార్య సమర్థించటం, జాతీయగీతం ఆలాపిస్తుండగా విశ్వహిందూ మహాసభ నుంచి ఆయన వాకౌట్ చేయటంపట్ల కేంద్ర హోంమంత్రి శ్రీ చావన్ ఈ రోజు లోక్‌సభలో తీవ్ర విచారం వ్యక్తంచేస్తూ, చట్టరీత్యా వీలైన అన్నిచర్యలను శంకరాచార్యపైప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.

కాంగ్రెస్‌సభ్యుడు యస్. కె. సాల్వే విశ్వహిందూ మహాసభలో శంకరాచార్య చేసిన ప్రసంగంగురించి తెచ్చిన సావధాన తీర్మానంపై జరిగినచర్చ సందర్భంలో శంకరాచార్యుని వెంటనే అరెస్టుచేయాలని పట్టుపట్టసభ్యులు డిమాండ్ చేశారు

శంకరాచార్య చేసిన ప్రసంగంలాంటి ప్రసంగాలనే ఆర్. యస్. యస్. నాయకుడు గోల్వాల్కర్‌కూడా చేశాడనికాంగ్రెస్‌సభ్యుడు శ్రీ తులసీదాస్ యాదవ్ అనటంతో జనసంఘ్ సభ్యులకు వామపక్ష సభ్యులకు మధ్య వాగ్యుద్ధం ప్రారంభమయి కొంతసేపు గందరగోళం ఏర్పడింది.

యాదవ్ మాటలకు జనసంఘ్ సభ్యులు అత్యంతరం తెలుపుతుండగా కమ్యూనిస్టు, యస్. యస్. పి. సభ్యులు లేచి కేకలు వేశారు.

స్పీకర్ తోక్యంచేసుకొని సభలోప్రశాంతిని నెలకొల్పిన తరువాత జనసంఘ్ సభ్యుడు శ్రీజగన్నాథరావు జోషిమాట్లాడుతూ అంటరాని తనం పట్ల ఆర్. యస్. యస్. కు నమ్మకం లేదని అన్నారు. గోల్వాల్కర్ పేరును ఈ సందర్భంగా సభలో ప్రస్తావించటం తగునా అని పాయింట్ ఆఫ్ ఆర్డర్లు లెవ్వనెత్తారు.

జోషి ప్రకటనను వామపక్ష సభ్యులు సవాలు చేశారు.

అంటరాని తనాన్నిసమర్థిస్తూగోల్వాల్కర్ ఇచ్చిన యింటర్వ్యూ కాపీ ఒకటి తన దగ్గర వుందని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే ప్రకటించాడు.

సావధాన తీర్మానం పూరీ శంకరాచార్యపై సంబంధించినది కాబట్టి ఇతరులపేర్లు ప్రస్తావనకు తేవద్దని స్పీకర్ రూలింగ్ యిచ్చారు.

సభలు ఆయనను ఆపుతగిలి వెంటనే పూరీ ఆచార్యుణ్ణి అరెస్టు చేయవలసిందిగా కోరారు.

శంకరాచార్యుల ప్రసంగం, తనకే తీవ్ర ఆగ్రహం కల్గించిందని, చట్ట ప్రకారం ఎంత తీవ్ర చర్యతీసుకోవటానికి వీలయితే, అంత తీవ్ర చర్య తీసుకుంటానని చావన్ అన్నాడు.

అంటరాని తనం విషయంలో ప్రభుత్వ అభిప్రాయాలు అతి స్పష్టమని చెప్పారు.

అంటరాని తనం అనేది మన దేశ చరిత్రకు, సమాజానికి "నల్లని మచ్చ" అని వర్ణించారు.

ఈ సమస్యపై ప్రత్యేకంగా చర్చ జరపాలని డి. యమ్. కె పక్ష నాయకుడు కె.అంబళగన్ చేసిన సూచనను ప్రతిపక్ష పార్టీలు బలపర్చాయి.

సాంఘిక సంక్షేమ పద్దులపై జరిగే చర్చ సందర్భంలో యీ సమస్యపై సభ్యులు మాట్లాడవచ్చునని స్పీకర్ అనటంలో "అలా వీలు లేదు వీలు లేదు"అని కేకలు వినవచ్చాయి.

సభ్యులు పట్టుదలగావుంటే సభాకార్యక్రమాల సలహా సంఘంతో ఆ విషయం పరిశీలించవచ్చునని స్పీకర్ అన్నాడు.

గని ప్రమాదంలో 300 మంది మృతి

—మెక్సికోలో ఘోర సంఘటన

మక్సికో (మెక్సికో), ఏప్రిల్ 1

గతరాత్రి మెక్సికోలో జరిగిన గని ప్రమాదంలో 300 మంది కార్మికులు చనిపోయారని అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

గని ప్రమాదంలో తన బంధువు చిక్కుకపోయాడనే చికాకుతో ఒక వ్యక్తి గ్యాస్‌పిట్‌లో పడి నేడు మరణించాడు.

ఇక్కడికి సమీపంలో అన్ని బార్లూ, టావర్ గనిలో గత రాత్రిపండలు ప్రేలుడుప్రమాదం సంభవించింది. గని ముఖద్వారం వద్ద 12 కాలిపోయిన శవాలను రెడ్‌క్రాస్ కార్యకర్తలు బయటికి తీశారు.

గనిలో చిక్కుకొనిపోయినవారు ఏడెక్కరూ కూడా ప్రాణాలతో వున్నట్లు ఆశించకూడదని సహాయక దళాల నిర్వహణ అధికారి రాయిటర్ విలేకరికి తెలిపారు.

గ్యాస్‌పిట్‌లో పడిపోయిన వ్యక్తి శవాన్ని రెడ్‌క్రాస్ కార్యకర్తలు రక్షణ కవచాలను ధరించి బయటికి తెచ్చారు.

నేపాల్ ప్రధాని రాజీనామా

కాఠ్మండు, ఏప్రిల్ 2

నేపాల్ ప్రధాని సూర్య బహద్దుర్ థాపా, నేడు తమ రాజీనామాను రాజు మహేంద్రకు సమర్పించారు.

రాజుమహేంద్ర కొత్తమంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసేందుకు వీలుగా రాజీనామా చేస్తున్నానని ఆయన రేడియో ప్రసంగం చేశారు.

నేను చాలా కాలంనుండి ప్రధానిగా వున్నాను. ప్రజాస్వామ్య పంథాను అభివృద్ధి పరచేందుకు మార్పు అవసరం. అందువల్ల రాజీనామా చేస్తున్నానని ఆయన అన్నాడు.

1967 జనవరిలో ఆయన ప్రధాని పదవిని స్వీకరించాడు. అంతకు పూర్వం రెండున్నర సంవత్సరాలపాటు ఆయన మంత్రి మండలి అధ్యక్షులుగా వున్నాడు.

కొత్త మంత్రివర్గం ఈ రోజు సాయంత్రంలోగా ప్రకటింప బడుతుందని అనుకుంటున్నారు.

కాంగ్రెస్‌ను రద్దు చేయాలని కోరుతూ అనధికార తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

కాంగ్రెస్‌పార్టీని రద్దుచేయాలనే అనధికార తీర్మానంపై ఫరీదాబాద్ సమావేశంలో చర్చ జరగాలని ఢిల్లీకి చెందిన కాంగ్రెస్ వాదిఒకరు అనధికార కార తీర్మానానికి నోటీస్ యిచ్చారు. ఫరీదాబాద్ సమావేశం ఈ నెలాఖరున జరుగుతుంది.

జాతిపిత గాంధీ వాంఛలను మనం ఎలాగూ నెరవేర్చలేక పోయినాం గనుక, ఆయన శత జయంతి సంవత్సరంలో, "కాంగ్రెస్‌ను రద్దుచేయమన్న" ఆయన తుది సలహా నయినా పాటించు దామని నిజలింగప్పకు వ్రాసిన లేఖలో శ్రీజగదీష్ వాడేషియా అన్నారు.

రాజకీయాలు వదిలి, గాంధీ అంటే అభిమానం గలవారు నిర్మాణ కార్యకలాపాల్లో పాల్గొనటం మంచిదని సూచించాడు.

మనల్ని మనం తక్కదిద్దుకోవటానికి ఇంతకంటే మంచిమార్గంలేదు. నిస్పృహతో ఈ సూచన చేశానన్న అందుకు నేను విచారించను" అని ఆ లేఖలో వ్రాశాడు.

అమెరికా సైనిక వ్యయంలో కోత ప్రతిపాదన

వాషింగ్టన్, ఏప్రిల్ 1

సైనిక వ్యయంలో మరికొంత కోత పెడుతూ అమెరికా రక్షణమంత్రి మెల్విన్ ఆర్. లెయిర్డ్ నేడు పార్లమెంటులో వ్యవహారాల సైనిక కమిటీకి తెలిపారు.

విమర్శకులలో దాంబుదాసుల కేంద్రాలను యుద్ధ నౌకలను లగ్గించడంద్వారా పొదుపు చేసే పథకాలున్నట్లు ఆయన చెప్పారు.

జూలై ఒకటవ తేదీనుండి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి సైనిక వ్యయం క్రింద 7,780 కోట్ల డాలర్లు వుండాలని ఈ కొత్త ప్రతిపాదన తెలుపుతోంది.

పాకిస్తాన్ అంతటా విచారణ కేంద్రాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

పశ్చిమ పాకిస్తాన్ ముఖ్య పట్టణమైన రావల్పిండిలో విచారణల కేంద్రాన్నారంభించినట్లు ఏర్పడాయి.

ప్రజలవద్ద నుండి వచ్చే ఫిర్యాదులు, ఆరోపణలు ఎంతవరకు న్యాయమో పరిశీలించి మార్షల్‌లా అధికారులకు సూచనలిచ్చేందుకు ఈ కేంద్రం ఏర్పాటు చేయబడింది.

అవినీతి ప్రజలపై అధికార దుర్వినియోగంలాంటి ఆరోపణలను యీ కేంద్రం పరిశీలిస్తుంది. వ పాకిస్తాన్ అంతటా యిలాంటి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. సరియైన ఆరోపణలను యీ కేంద్రాలకు సమర్పించినట్లయితే ప్రజలను పాక్ రేడియో కోరింది. అంతే కోర్టులలో నడుస్తున్న కేసులనుగాని, లేదా కోర్టులలో శిక్షింపబడిన కేసులను యీ కేంద్రాలకు తెలియపర్చరాదని రేడియో తెల్పింది.

గత రెండు రోజుల కోయ్యనగర్ వద్ద 7 సార్లు స్వల్పంగా భూమి కంపించింది.

భూ సంస్కరణల చట్టాన్ని సవరించే ప్రసక్తి లేదు

శ్రీమతి గౌరి స్పష్టీకరణ

తిరువనంతపురం, ఏప్రిల్ 2

కేరళ భూ సంస్కరణలచట్టానికి కేంద్రం తలపెట్టిన సవరణలను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించదని కేరళ రెవిన్యూ మంత్రి శ్రీమతి కె. ఆర్. గౌరి నేడొక పత్రికా ప్రకటనలోచెప్పారు, ఈ బిల్లును చట్టబద్ధంగా అమలుపరచడానికి కేంద్రం అడ్డుపడుతున్నట్లు ఆమె చెప్పారు.

భూసంస్కరణలు బిల్లు మహాయితయాన చేసేటప్పుడు ప్రణాళికా సంఘం యిచ్చిన సలహాలను దృష్టిలో పెట్టుకొని రైతుల అవసరాలకు వీలుగా చట్టాన్ని రూపొందించామని ఆమె చెప్పారు.

భూసంస్కరణ చట్టాన్ని సవరించాలని యిటీవల కేంద్ర హోంమంత్రి శ్రీ చావన్ చేసిన ప్రకటన వెనక కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ప్రోద్బలం వున్నట్టు ఆమె స్వయంగా భావిస్తున్నారు.

పాలస్తీనా గెరిల్లాలకు పెకింగ్ మద్దతు

మాస్కో రేడియో ఖండన

మాస్కో, ఏప్రిల్ 2

పశ్చిమాసియాలో శాంతియుత పరిష్కారానికి విఘాతం కలిగిస్తున్న పాలస్తీనా గెరిల్లాలకు పెకింగ్ మద్దతిస్తూ అక్కడ శాంతి ప్రయత్నాలను భగ్నంచేస్తున్నదని మాస్కో రేడియో ఖండించింది.

అరబ్‌దేశాలలోని ఉగ్రవాదులను ఉద్దేశపూర్వకంగా చైనా బలపరుస్తూ వుందని మాస్కో రేడియో స్పష్టంచేసింది.

బీహార్ మంత్రివర్గ శాఖల కేటాయింపు

పాట్నా, ఏప్రిల్ 2

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ దర్గా హరిహర్ సింగ్‌నేడు ఢిల్లీ బయలుదేరివెళ్ళారు.అంతకు ముందు ఆయన తన 11 మంది మంత్రివర్గ సభ్యులశాఖల కేటాయింపులవివరాలను గవర్నరుకు సమర్పించారు. తనమంత్రివర్గ విస్తరణ విషయమై కాంగ్రెసు అధిష్టాన వర్గంతో శ్రీ సింగ్ సంప్రదింపులు జరుపుతారు.

విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసిన సమాచారం మంత్రివర్గశాఖల కేటాయింపు ఈ క్రింది విధంగా జరిగింది.

డాక్టర్‌జగన్ నారాయణ్‌సింగ్(జనతా) రెవిన్యూ. అడవులు, ఇరిగేషన్, యస్. ఇ. హోరో (జార్ఖండ్) విద్య. జగదేవ్ ప్రసాద్, (కోయిరీదేవ్) సదీపోయప్రాజెక్టులు, ప్రణాళిక. బాదర్ పాండే పరిశ్రమలు, కమలదేవ్ నారాయణసింగ్: గనులు, దుమార్‌లాల్ మైత్రా: ఆరోగ్యం, కార్మిక. సుఖదేవ్ మహతో: వ్యవసాయం, ముంగేరిలాల్: స్థానిక స్వపరిపాలన. మహ్మద్ హుస్సేన్ అజాద్: రవాణ, జనాబ్‌హుస్సేన్. అర్థికం.రాష్ట్రపోలీస్.కమ్యూనిటీ అభివృద్ధి. పరిపాలనా.

అయితే 8 మంది మంత్రులు కాంగ్రెసుకు చెందినవారు.

మిగతా శాఖలను ముఖ్యమంత్రి నిర్వహిస్తారు.

రాంఫుల్ రాజీనామాలు ఆమోదం

బీహార్ మంత్రివర్గానికి రామ్‌ఫుల్ రాజా యిచ్చిన రాజీనామాను గవర్నరు శ్రీ నిత్యానందకటంగ్ ఆమోదించారు.

కాంగ్రెసునాయకత్వాన ఏర్పడినసమ్మిశ్రమ ప్రభుత్వ మంత్రివర్గంలో శ్రీ రాంఫుల్ రాజామంత్రిగా మార్చి 7 వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. మార్చి 28 వ తేదీన ఆయన రాజీనామా చేశారు.

విదేశీ వాణిజ్యం జాతీయకరణ

లోక్‌సభలో సభ్యుల సూచనకు మంత్రి భగత్ తిరస్కృతి

న్యూఢిల్లీ ఏప్రిల్ 2

ఎగుమతి - దిగుమతుల వాణిజ్యాన్ని జాతీయం చేసేందుకు వాణిజ్యశాఖా మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు తిరస్కరించారు.

వాణిజ్య వేత్తలు చేసే అండర్. వోవర్ యిన్‌వాయిస్‌లద్వారా విదేశీమారక ద్రవ్య అపహరణ జరగకుండా వుండేందుకు ఎగుమతుల - దిగుమతుల వాణిజ్యాన్ని జాతీయం చేయాలని నేడు లోక్‌సభలో అనేకమంది సభ్యులు డిమాండ్ చేశారు.

శ్రీ కె. సూర్యనారాయణ చేసిన సూచన పై వ్యాఖ్యానిస్తూ, దిగుమతుల - దిగుమతుల వాణిజ్యంలో ప్రభుత్వరంగ వాణిజ్యాన్ని విస్తృతం చేయటం జరుగుతుందని. ఒక్కసారే విదేశవాణిజ్యాన్ని జాతీయం చేయటం సాధ్యంకాదని శ్రీ భగత్ అన్నారు.

ఈ వాణిజ్య రంగంలో ప్రభుత్వ కార్యకలాపాలు చెప్పుదగిన విస్తృత మవ్వాలని ఆయన అన్నారు.

పడవ మునిగి 70 మంది మృతి

ఉత్తరప్రదేశ్‌లో దుర్ఘటన

బస్రా (బీహార్) ఏప్రిల్ 1

బీహార్ రాష్ట్రంలోని సరణ్ జిల్లా నుండి ఉత్తర ప్రదేశ్‌లోని బాలియా గ్రామ సంతకు బోటుపై ప్రయాణం చేస్తున్న 70 మంది సర్యూనదిలో మునిగిపోయినట్లు ఇక్కడికి అలస్యంగా అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

సరణ్‌జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్. ఎస్. పూరి బాలియా పోలీసులను ఆ ప్రమాదస్థలానికి వెళ్ళి దర్యాప్తుజరపవలసినదిగా కోరారు. అయితే ఉత్తరప్రదేశ్ పోలీసులు బోటు మునిగిన ప్రదేశం ఖచ్చితంగా తేలనందున ఈ విషయంలో జాగ్రత్త చేయవలసిందిగా చెప్పినట్లు తెలుస్తున్నది. బోటుపైన క్రిక్కిరిసి హడ్సున్నందువల్ల బోటు మునిగిపోయింది. ఉత్తరప్రదేశ్ పోలీసుల తర్వ అసమంజసంగాను, హృదయలేని పనిగాను వుందని శ్రీ పూరి విమర్శించారు.

8 మృతదేహాలను మాత్రం వెలికితీశారు. మిగతావాటి ఆచూకీలేదు.

ఉత్తరప్రదేశ్‌లో యీ సంఘటన జరిగినప్పటికీ సరణ్‌పోలీసులు కేసు నమోదుచేయనట్లు శ్రీ పూరి చెప్పారు.

సూరత్‌కు దగ్గరలో వున్న ఉక్కాయి ప్రాజెక్టువద్ద నిన్న ఒక మోటారుబ్రద్దు పట్టితవ్వే యంత్రంతో ఢీకొన్నందువలన 10 మంది గాయపడ్డారు.

చోడవరం తాలూకా గ్రామాధికార్లఆందోళన

చోడవరం, ఏప్రియల్ 2

విశాఖపట్నంజిల్లా చోడవరం తాలూకాలో 350 గ్రామాధికార్లు పని నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు

ఆందోళనలో గ్రామ సేవకులు కూడా పాల్గొన్నారు గ్రామాధికార్ల ఆందోళన వలన గ్రామస్థాయిలో ప్రభుత్వపని పూర్తి నిలిచిపోయింది.

శ్రీ జి. పార్థసారథికి కొత్త పదవి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఐక్యరాజ్యసమితిలో ఇండియా శాశ్వత ప్రతినిధిగా పనిచేసిన శ్రీ జి. పార్థసారథి జవహర్‌లాల్‌నెహ్రూ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునిగా, రాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్ నియమించారు.

తూర్పు

యార్లగడ్డ కమ్యూనిస్టు పార్టీ శాఖా సభావేశం

నల్లపల్లి, ఏప్రిల్ 2

దివితాలూకా యార్లగడ్డ గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖా మహాసభ గతనెల 28 వ తేదీన శ్రీ బొద్దా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. 22 మంది హాజరయినారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కంఠమనేని అధ్యక్షతన జరిగిన రాజకీయ రిపోర్టు యిచ్చినారు. దరిమిలా శాఖా కార్యదర్శి పంటనాల ప్రతాప్ గత శాఖా మహాసభ నుండి యింతవరకు గ్రామంలో జరిగిన పార్టీ కార్యకలాపాలను సమీక్షించారు.

విశాలాంధ్ర దినపత్రికకు రెండు సంవత్సర చందాలను కట్టించుకున్నామని 27 వ తేదీనుండి గ్రామంలో పార్టీ నిధి వసూలు చేయుటకున్నూ తీర్మానించబడినది

ఇదే సందర్భములో మహాసభలో పార్టీ నిధికిగాను అప్పటికప్పుడు పలువురు పార్టీ సభ్యులు రు. 480 లు వాగ్దానము చేశారు. ఫీడియల్ నల్లవ తారీఖు నాటికి గ్రామంలో తిరిగి పూర్తిగా నిధి వసూలు చేయుటకు నిర్ణయించబడినది.

తర్వాత శ్రీ బొద్దాకోటేశ్వరరావుగార్ని కార్యదర్శిగాను, శ్రీ కొర్లి వెంకటరామారావుగార్ని సహాయ కార్యదర్శిగాను, మరికొందరిని కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకొనబడినది.

విచ్ఛిన్నకుల్ని ఓడించాలి

[4 వ పేజీ తరువాయి]

తెలంగాణారైతులూ, కూలీలూసంఘటితంగా పోరాడుచున్నారు. కొండలుస్వాధీనపరచుట, దోపిడీలూ ఆంధ్ర మహాసభను చీల్చిన తర్వాత, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన పోరాటపథం గావించి, వేలాది రైతుకూలీ నిరుపేద ఆత్మబలిదానంతో రాజకీయ వ్యవస్థనూ, దాని రాజీదార్లనూ కూల్చారు. ఆ సందర్భంలో ఆంధ్రప్రాంతంనుండి తెలంగాణా కందిన సహాయ సహకారాలు అమూల్యం.

తెలంగాణాలో భూస్వామ్య నిరంకుశత్వం

రాజకీయ వ్యవస్థనూ, దాని రాజీదార్లనూ కూల్చడంయేగల్గారే కాని, తెలంగాణాలో పునర్వికాసాన్ని వేగంగా సాధించలేకపోయారు. రాజకీయ ప్రతినిధులైన జాగీర్దార్లు, జమీందార్లను తాత్కాలికంగా అధికారభ్రష్టుల్ని చేయగలిగారే కాని, సమాజజీవితానికి ఉపయోగకరమైన ఉత్పత్తి వనరుల్ని వారినుండి సంపూర్ణంగా లాక్కోలేకపోయారు. భూస్వామ్య బంధనాల్ని తెంచివేయలేకపోయారు. కేంద్రం తనస్వాధీనంచేసుకుంటూ భూస్వాముల్ని ఆదుకుని రైతాంగాన్ని అణచివేయడంతోనూ, వర్గశక్తుల బలాబలాల్లో వచ్చిన తారతమ్యంవల్లనూ. అప్పుడప్పుడే ఆవిర్భవించుతూ అధికారం చేజిక్కించుకున్న బూర్జువావర్గపు తీయనికబుర్లు పలలో యిరుక్కొనడంవల్లనూ పోరాటపటిమ సన్నగిల్లి, బూర్జువావర్గపు హామీలతో తృప్తి చెందారు. అధికారం తిరిగి సామ్రాజ్యవర్గాన కూలిన శకమైంది.

ఉజ్జ్వలంగా జరిగిన ప్రజాతంత్ర పోరాటాలు. త్యాగాల భరితంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడడంతో ఉత్సాహం వెల్లివిరిసింది. జాతివిజాతీయానికి యిక ధోకాలేదన్న అభిప్రాయం ఏర్పడింది. పదులపై కాకుండా స్వాతంత్ర్యపైనే ఆధారపడి జీవితాల్ని బాగుచేసుకోవాలి.

తెలుగుజాతి సంతోషించింది. కాని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వారు తెలుగు ప్రజల ఆశలను అడియాసలు చేశారు.

తెలంగాణాకు జరిగిన అన్యాయం

వెనుకబడిన ప్రాంతాలు నిర్లక్ష్యం చేయబడ్డాయి. ప్రజాతంత్రవాదులు, కమ్యూనిస్టుపార్టీ ఎన్నిసార్లు హెచ్చరించినా ప్రయోజనం లేకపోయింది. దొరతనానికున్న బ్రూట్ మెజారిటీతో ప్రతి చక్కనివ్రతిపాదననూ తిరస్కరించారు. పదవీవ్యామోహపరులూ, స్వప్రయోజన పరులూ, అధికారంలో చేరినప్పుడు ఏమేమి జరగాలో అన్నీ జరిగాయి. ఆర్థిక వక్షపాతం అవినీతి, లంచగొండితనం విపరీతంగా వ్యాపించాయి. తమ పదవుల నిమిత్తం కాంగ్రెసు వాదులు, తాము ప్రాతినిధ్యం వహించే వెనుకబడిన ప్రాంతాలను పణంగా పెట్టారు. విద్యా సౌకర్యాలు అవసరమైనంత పెంచలేదు. స్కూళ్ళు, కాలేజీలూ అందుబాటులో లేకా. ఫీజులభారం వల్ల, ఆర్థిక బరుగు స్థితిలోనూ విద్యావంతులు తక్కువై నారు. దానికి తోడు వున్న కొద్దిమందిలోనూ నిరుద్యోగులూ పుండరిడ్డవారు చాలా మంది వున్నారు. తెలంగాణా ప్రాంతపుపోస్టు తెలంగాణా వారికే పుండాలనే నిబంధన ఘోరంగా వుల్లంఘింపబడి, ఆంధ్ర ప్రాంతీయులు నింపివేయబడ్డారు. తమ తమ ప్రాంతీయులకు, ఆశ్రితులకు ఉద్యోగాల నిమిత్తం తెలంగాణా హక్కుల నిర్లక్ష్యం చేయబడ్డాయి. తెలంగాణా ప్రాంతపు అధికారులూ, కాంగ్రెసు నాయకులూ, తమ ప్రయోజనాల నిమిత్తం అధ్వరుల్ని, ఉద్యోగాల్లో నింపివేశారు. దానితో నిరుద్యోగుల్లో, విద్యార్థుల్లో, యువజనుల్లో తీవ్రమైన అసంతృప్తి బయలుదేరింది. రెండు ప్రాంతాల నిబ్బందికి విరోధీకరణవల్ల తెలంగాణా నిబ్బందికి తీవ్రమైన అన్యాయం జరిగింది. ఎన్నిసార్లు విజ్ఞప్తులు పంపుకున్నా ప్రయోజనం లేకపోయింది. దానితో ఉద్యోగుల్లోనూ అసంతృప్తి బయలుదేరింది. ప్రాజెక్టు సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యాలు, పరిశ్రమల్లోహద్దు గుణనియమైన అన్యాయం జరిగింది. తెలంగాణకు అదనపు నిధులు కేటాయించకపోగా తెలంగాణాలోని రిసోర్సుమీదనుండి (అంటే అధ్వంగా ప్రజలు చెల్లించిన పన్నులను, అభివృద్ధి పెట్టుబడివాడు.) ఆంధ్ర ప్రాంతంలో వినియోగించడంతో పరిస్థితి నానాటికి తీసికట్టు, నాగంబొట్టుగామారింది. పైగా తెలంగాణాలో ప్రాజెక్టులద్వారా భూములను అర్థికంగా బలపడిన ఆంధ్ర ప్రాంతీయులు కొనుక్కొన్నారు. పోటీలో తట్టుకోలేని తెలంగాణా రైతు ఆ భూములు వదలుకో వలసిరావడం భాదాకరమైంది. తెలంగాణాలోని భూముల కొనుగోలు వ్యవహారాలు "రీజినల్ కాన్సిలు" కంట్రోలు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ ఎవరూ ఖాతరు చేయలేదు. దాని పరిణామం రైతులలో కూడా అసంతృప్తి ప్రబుద్ధంగా ఉండి ఇప్పటి ఆందోళనపట్ల తాటస్థ్యంతో కూడిన సానుభూతిగా పరిణమించింది.

పోదంపాడువంటి బృహత్పథకం తెలంగాణాకు ప్రాణం వంటిది. అది నిర్మిస్తే తెలంగాణ అంతటికీ నీరు పారుదల సౌకర్యం ఏర్పడేది. 28 లక్షల ఎకరాల తెలంగాణాకు నీటి సౌకర్యం కలిగేది. కాని ఆ బృహత్పథకం నిధులు లేవనే కుంటిసాకుతో 4 వ వంతుకు కుదించబడి. 5½ లక్షల ఎకరాలకు మాత్రమే నీరందించే మామూలు ప్రాజెక్టుగా మార్చబడి, "వందపాండవులు మందంకోళ్ళు ..... సామెతలాగాఅయింది. నత్త నడక ప్రారంభించింది.

ఆంధ్ర ప్రాంతం వారి పెద్దన్నయ్య ధోరణి

వీటన్నిటికీతోడు ఆంధ్రుల పెద్దన్నయ్య ధోరణి అగ్నికి ఆజ్యమైంది. మేమే మీకు నిజాం బానిసత్వాన్నుండి విముక్తి ప్రసాదించామనీ, "మేము" లేకుంటే మీకు మనుగడే లేదనే ధోరణి అక్కడక్కడ. స్పష్టతకమయ్యింది. ఇక్కడి ప్రజల భాషా, స్థాయా కొన్నిసార్లు హేళనకు గురైంది. దానితో వెనుకబడినతనంనుండి ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ రోషంగా, ప్రతీకారేచ్ఛగా మారింది. ఇది సర్వేసర్వత్రా జరిగిందనికాదుకాని: అలాంటి చేయదగ్గంత తక్కువగామాత్రం లేదు.

పైవాటన్నిటితో తెలంగాణా అట్టుడికినట్టుడికింది. తమ హక్కులు నిర్దాక్షిణ్యంగా కాలరాచివేయబడ్డాయనీ, ఇదే సాగితే భవిష్యత్తులో పూర్తిగాదెబ్బతింటామనే చైతన్యం కలిగింది. తమ హక్కుల రక్షణకు తెలంగాణా ఆందోళన ప్రారంభించింది.

తెలంగాణా హక్కుల రక్షణ ఉద్యమం :

తెలంగాణాలోని విద్యార్థులూ, యువజనులూ హక్కుల రక్షణ ఉద్యమం ప్రారంభించారు. ఉద్యమం బలంగా సాగింది. ప్రభుత్వానికి జరిగిన అన్యాయాలకు నంతాయిష్ అడిగారు. ముందు తటపటాయించినా, ఉద్యమపు తాకిడికి లొంగితీరవలసి వచ్చింది.

"అభివృద్ధి ఒప్పందం" నిర్వయాలమేరకు ప్రభుత్వానికి చివరి అవకాశం వచ్చింది. విద్యార్థులు ఆందోళనను ఆపివేయాలనీ, అయుక్తప్రకారం 'ఒప్పందాన్ని' అమలు జరుపనియెడల తిరిగి ఉద్యమాన్ని పునః ప్రారంభించాలనీ నిర్ణయించారు. కాని అప్పుడే అందులోనే ఒక వర్గం "ప్రత్యేక తెలంగాణా" అనే వినాదాన్ని లేవదీసింది.

తెలంగాణా ప్రజలలోని అసంతృప్తిని ఈ చీలికవాదులు ఉపయోగించుకోటానికి తయారయ్యారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమ నాయకులు ఎవరు ?

ఈ వుద్యమ నిర్వాహకుల గత చరిత్రల్ని పరిశీలించినా, వారి కార్యకలాపాల్ని పరిశీలించినా స్పష్టమయ్యే విషయం - వారంతా భూస్వామ్య శక్తులు. ప్రతీక శక్తులు వినాయకులు అదృశ్యంగా వున్న ఉద్యమకారుల్ని పరిశీలిస్తే దీనికంతటికీ మూలపురుషులెవరో, వారెందుకు యిలా చేస్తున్నారో అర్థమవుతుంది. వీరికి మొదటి నుండి 'విశాలాంధ్ర' ఏర్పడటం సుతరామూ గిట్టదనీ, పదవుల కోసం వారు పార్టీలను, దుస్తులు మార్చినంతసేలికగా మార్చగలరనీ, అసంతృప్తిపరులు గావడంవల్ల వారెందుకయినా తగుదురనీ విద్యార్థులను ఇందుకు పాచికలుగా మాత్రమే వాడుకుంటున్నారనీ, అందులో వారు కృతకృత్యులయ్యారని గమనించవచ్చు. వుద్యమ స్వభావాన్ని పరిశీలించి లాభనష్టాల్ని బేరీజు వేయాల్సిన అవసరం అందులో గర్భితమైన ప్రమాదాన్ని వెలికితీయాల్సిన అవసరంమాత్రం వుంది.

'తెలంగాణా నదన్సు' అంటూ జరుపబడిన ఒక దానిలో వారు తెలంగాణాలో భూస్వాములంటూ ఎవరూ లేరనీ, వారితో పోట్లాడాలని కమ్యూనిస్టులు చెప్పేది అభూత కల్పన అంటూ ప్రకటించుకున్నారు. ముందు వారెన్ని కబుర్లు చెప్పినా, వారి నిజస్వరూపాన్ని మాత్రం దాచుకోలేకపోయారు. పాపం వారికి తెలంగాణా అంతటా కంచుకాగడాతో గాలించినా 'భూస్వాములే' కన్పడలేదట.

ప్రత్యేక తెలంగాణా రాగానే సమస్యలన్నీ పరిష్కారమౌతాయా? ఇప్పటి ఉద్యమకారులు రూపంలో అవతరించిన భూస్వామ్య ప్రతీపశక్తులు నష్టాల గురించి ఎందుకాలోచిస్తాయి? తమ స్వప్రయోజనాలకోసం? చిన్న రాష్ట్రాలయితే గుప్పిటలో వుంచుకోవచ్చునే. కాక్ష - అంటే యిప్పుడులేదకాదు - గాని, యింతకన్నాబలంగానూ, ఇప్పుడు అవతిష్టపాలైన యీ రూపంలో, మరికొన్నాళ్ళు తాము నిరాటంకంగా అధికారం చెలాయించవచ్చునే దుష్టబుద్ధితోనే ఈ ఉద్యమాన్ని లేవదీశారు.

తెలుగు ప్రజలకు చీల్చడానికి "డబ్బు"

ప్రత్యేక ఉద్యమానికి ధన సహాయం పుష్కలంగా అందుతోందన్న సంగతి వారి ఉద్యమ నిర్వహణ తీరుతెన్నులే చెబుతున్నాయి. అంతపుష్కలమైన ధనసహాయం వీరికెలావచ్చిందో? ఏ వర్గాల సహకారిస్తున్నాయి? గుజరాతీ, మార్వాడీ వ్యాపారులు, పెట్టుబడిదార్లు, హుజీదారులు, జాగీర్దార్లు, జమీందార్లమైదలగువారు పుష్కలంగా అందిస్తున్నారు డబ్బుసంచులు. అన్యాయపడ్డవారికి తెలంగాణా దాగుపడాలన్న కోర్కె వుండన్న మాట ఎంతటిమూర్ఖుడుగూడా నమ్మడు. ఇర్షడిమిగతా వారికి తాము 20 సంవత్సరాల క్రింద పోగొట్టుకున్న దాన్ని తిరిగి సాధించుకోగలమనే దురాశ, ఇంతకు పూర్వం హైదరాబాదులో తమ యిష్టా యిష్టాల ప్రకారం కంట్రోలు చేసిన మార్కెట్లు, అంధ్రుల పోటీతో తమకు కాకుండా పోయిన మంటతో గుజరాతీ, మార్వాడీ తదితర ప్రతీకశక్తులు, ఈ వుద్యమానికి బలంగా పెట్టుబడి పెడుతున్నాయి. కాని శివసేనలాగా, ఎదురు తిరిగితే తమ గతేమిటో తెలియకుండానే వేర్పాటు ధోరణికినీ, ప్రాంతీయ భావాల్ని ప్రోది చేస్తున్నారు.

వీటన్నింటినీ పరిశీలించినప్పుడు, తెలుగు జాతికి అన్ని రకాలుగా నష్టదాయకమైన ఈ ఉద్యమం ఎంత ప్రమాదభరితమైనదో, నష్టదాయకమో తెలుగుజాతి గుర్తించవలసి ఉంది. త్రిప్పికొట్టవలసి వుంది.

ఈ పరిస్థితికి భాధ్యులెవరు? — కాంగ్రెస్

ఇన్ని కల్లోలాలూ, ఆస్తి నష్టానికి కారణమూ, అత్యంత హేయమైన మతపర కారణంగా పరస్పర ద్వేషాలమూ, ఈర్ష్య, ప్రతీకారేచ్ఛతో జాతి తుకతుకలాడిపోవడానికి కారణ మెవరు? వీటన్నిటికీ కాంగ్రెసు పార్టీయే భాధ్యురాలు.

అందుచే తెలుగు ప్రజలంతా ఏకమై ఈ కాంగ్రెసును గద్దెదింపడానికి ఉద్యుక్తులు కావాలి. వారి కొత్తవేషాలను బహిర్గతం చేయాలి. ప్రజాతంత్రవాదులంతా పూనుకొని భూస్వాములూ, పెట్టుబడిదార్ల పనిపట్టి కాంగ్రెసు పూనుకొన్న ఈ పోరాల్ని నిరోధించాలి. అలా కానినాడు జాతి భవిష్యత్తుకే ప్రమాదం. నకాలంలో మేల్కొని, విచ్ఛిన్నత నెదిరిస్తూ కాంగ్రెసుప్రభుత్వాన్ని కూల్చివేయడమే ప్రజాతంత్రశక్తుల ప్రథమ కర్తవ్యం. సమస్యల పరిష్కారానికి మొదటిమెట్టు. ఈ సమయంలో మేధావి వర్గం తనమీదఉన్న బాధ్యతను నిర్వర్తించాలి.

తెలుగుజాతి ఉజ్జ్వల భవిష్యత్తుకై ప్రథమ సోపానమయిన ఐక్యతను ఎరక్షించడమే ధ్యేయంగా పనిచేయాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజా పనుల శాఖ

టెండరు నోటీసు

ఈ దిగువ సుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు ఏ డబ్ల్యు. డి. రిజిష్టర్డ్ క్లాసు III కంట్రాక్టర్లు మరియు కంపెనీల వద్దనుండి, నిర్ణీత ఫారములో కోరబడుచున్నవి.

కంట్రాక్టర్లు మరియు రిజిష్టర్డ్ కంపెనీలు సూపరింటెండింగ్ ఇంజనీర్, వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం.2 వారి కార్యాలయమునకు 28-4-69 తేదీ సాయంత్రం 4 గంటలకు అందునట్లుగా పంపవలెను. టెండర్లు అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు హాజరైన టెండరుదార్లు సమక్షములోనూ లేక వారి ఏజంట్లనమక్షమునగానీ తెరవబడును.

పనికి సంబంధించిన టెండరు పత్రములను సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో జేనేజరుగారి వద్దనుండి పనిచేయు వేళలలో 21.4.69 నుండి 28.4.69 వరకూ ప్రతి ఒకటికి రూ. 5-15 పైసల చొప్పున రుసుము చలానాద్వారా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తాండవ రిజర్వాయరు ప్రాజెక్టు డివిజను, నాతవరం వారికి టెండరుపట్టుగా P.W.D. III O.R. లో రుసుము చెల్లించి, చలానాను టెండరు పత్రముతో జతపరచి పొందవచ్చును. టెండరు పత్రములు పోస్టుద్వారా సంపబడవు.

టెండరు ఫారముల దరఖాస్తులు ది 19—4—69 లోగా అందునట్లు పంపవలెను.

పనుల నెం.	పని పేరు	బిడ్డర్ డిపాజిట్టు	కంట్రాక్టు పేరు	పని పూర్తిచేయవలసిన కాలము
1.	కళ్యాణపులోవ రిజర్వాయరు ప్రాజెక్టు యొక్క స్పిల్‌వే కట్టుటకు (కొరతవనులు)	రు. 4810/-	యల్.ఎస్.	అరు నెలలు

(సం.) కె. జగన్నాధరావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
వాల్తేరు సర్కిల్.

ANDHRA UNIVERSITY

REVISED NOTIFICATION

It is hereby notified that the examinations noted below will commence on the dates mentioned against each. All private candidates for M. A., and M. Com. Previous and Final Degree Examinations are required to take the examinations only at the University College of Arts, Law and Commerce, Waltair.

Candidates studying at P. G. Centre, Guntur and those who had failed in M. A. (Previous) & M. Com. (Previous) M. Sc. (Previous) Examinations held at the P. G. Centre in 1968 will take the ensuing examination at the A. U. P. G. Centre, Guntur only.

All candidates who have applied for admission to the examinations should proceed to their respective centres three days before the commencement of the Examinations and obtain their Hall Tickets in person from the Chief Superintendent of the centre concerned producing proper Identification certificates.

Diploma in Hindi	28—4—1969
P. G. Diploma in Sanskrit	30—4—1969
P. G. Diploma in applied Statics	19—5—1969
M. A., M. Com. Previous M. Sc. Previous and Final M. Sc (Tech.) B. Sc. (Special) B. Pharm. B. E., and B. Tech.	26—5—1969
M A and M Com Final	31—5—1969

—Controller of Examinations

తెలంగాణాలోని అవిశ్వాసాన్ని వాడుకుంటున్న స్వార్థపరులు

తెలుగుగడ్డను ముక్కచెక్కలు చేయతలపెట్టినవారిని ఎదిరించి పోరాడాలని శ్రీ స్వర్ణ వేమయ్య ఉద్ఘాటన

నెల్లూరు ఏప్రిల్ 2

"కాంగ్రెసు ప్రభుత్వ విధానాల ఫలితంగానే తెలంగాణా నిధులు వారికే ఖర్చుపెట్టకుండా 1956 ఒప్పందం భగ్నపుచ్చబడింది. దీనిద్వారా ఈ కాంగ్రెసు ప్రభుత్వం ఎడల తెలంగాణా ప్రజలలో అపనమ్మకాలు జనించడం సహజమే.

ఈ అపనమ్మకాలను, అవిశ్వాసాలను పదవులు కోల్పోయిన కాంగ్రెసు నాయకులు వుపయోగించుకొనితెలుగుగడ్డను ముక్కచెక్కలు చేయాలని చూస్తున్నారు" అని నెల్లూరుజిల్లా వ్యవసాయ కార్మికసంఘ మహాసభ అధ్యక్ష పీఠంనుండి శ్రీ స్వర్ణ వేమయ్య ఉద్ఘాటించారు.

నెల్లూరుజిల్లా వ్యవసాయ కార్మిక కి మహాసభ నెల్లూరు టవునుహాలులో మార్చి 23 వ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ స్వర్ణ వేమయ్య అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలలనుండి అన్ని తాలూకాలనుండి 800 మంది ప్రతినిధులు హాజరైనారు.

సంతాప తీర్మానాలు

మన రాష్ట్రములో వ్యవసాయ కార్మికులు జరిపిన పోరాటాలలో పాల్గొని ఉద్యమ నిర్మాణానికి కృషిచేసి యిటీవల కాలంలో మరణించిన వారిపట్ల యీ మహాసభ తన గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూవారికి విప్లవజోహార్లు అర్పించింది.

కోవూరు తాలూకా దామరపుడుగు గ్రామములో న్యాయమైన హక్కులకొరకు భూస్వాముల గూండాయిజాన్ని ఎదిరించినందుకు వ్యవసాయ కార్మికుడు, భూస్వాముల జరిసెల పోట్లకు మార్చి 9 వ తేదీన మరణించిన శ్రీ పడవల అప్పుల్యయ్య మరణమునకు మహాసభ తమ గాఢ సంతాపాన్ని తెల్పింది.

నెల్లూరు తాలూకా పెనుబర్తి గ్రామంలో యిటీవల భూస్వాముల రాక్షస హింసాకాండకు గురై ప్రాణాలు కోల్పోయిన వ్యవసాయ కార్మిక కార్యకర్తలు చంద్రారెడ్డి, పండయ్యగార్లకు తమ గాఢ సంతాపాన్ని తెలియజేసింది.

పై సంతాప తీర్మానములను శ్రీముత్యాల చిదంబరం, ప్రవేశపెట్టి వివరించిన తర్వాత మహాసభ ప్రతినిధులు తమ మౌనమును ప్రకటిస్తూ రెండు నిమిషాలు లేచి నిలబడినారు.

మహాసభ అధ్యక్షులు శ్రీ స్వర్ణ వేమయ్య మహాసభ ఎజెండాని ప్రతినిధులకు తెలియజేసి సభ జయప్రదం అగుటకు తోడ్పడమని కోరుతూ. నేడు అంధ్రసోదరులు ఆంధ్ర, తెలంగాణా అనుపాంతీయవిభేదాలతో కొట్టుమిట్టాడుతున్నారని యీకాంగ్రెసు విధానాల ఫలితంగా తెలంగాణా నిధులు ఆ ప్రాంతములో అభివృద్ధి పెట్టక 1956 లో కుదుర్చుకున్న ఒప్పందం నిబంధనలు ఫలితంగా వెనుకబడిన తెలంగాణా సోదరులకు సహజంగా ఈ ప్రభుత్వంపై ద్వేషం వచ్చిందని అన్నారు పదవులు కోల్పోయిన కాంగ్రెసు నాయకులు సంఘ విద్రోహులు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ప్రజల అసంతృప్తిని ఎక్కడాడుకుపట్టించారని తమ స్వార్థానికి ప్రజలను పనిముట్టుగా వాడుకొనే కార్యక్రమం చేపట్టారని విద్వేషక చర్యలకు పూనుకున్నారని ప్రత్యేక తెలంగాణా వి వా దా న్ని ప్రవేశపెట్టారని అన్నారు.

తర్వాత జిల్లావ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పేకేటి ఖానీం గత మహాసభనుండి ఈ సభవరకు జరిగిన సంఘ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లాలో గత 10 సంవత్సరాలుగా పైనుండి వ్యవసాయ కార్మిక ఉద్యమ చరిత్రనుకూడా కొంతవివరించి తెలియజేశారు.

కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికపైన, వారివారి తాలూకాల, గ్రామాలపై రిపోర్టులు, విపులాత్మకమైన సూచనలతో ఈ క్రింది వారు చర్చలో పాల్గొని సూచనలు చేశారు. కొండయ్యగార్లపల్లి, ప్రోలూరు ఆంధ్ర మహాసభను చీల్చిన తర్వాత, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన పోరాటపథం గావించి, వేలాది రైతుకూలీ నిరుపేద ఆత్మబలిదానంతో రాజకీయ వ్యవస్థనూ, దాని రాజీదార్లనూ కూల్చారు. ఆ సందర్భంలో ఆంధ్రప్రాంతంనుండి తెలంగాణా కందిన సహాయ సహకారాలు అమూల్యం.

తెలంగాణాలో భూస్వామ్య నిరంకుశత్వం

రాజకీయ వ్యవస్థనూ, దాని రాజీదార్లనూ కూల్చడంయేగల్గారే కాని, తెలంగాణాలో పునర్వికాసాన్ని వేగంగా సాధించలేకపోయారు. రాజకీయ ప్రతినిధులైన జాగీర్దార్లు, జమీందార్లను తాత్కాలికంగా అధికారభ్రష్టుల్ని చేయగలిగారే కాని, సమాజజీవితానికి ఉపయోగకరమైన ఉత్పత్తి వనరుల్ని వారినుండి సంపూర్ణంగా లాక్కోలేకపోయారు. భూస్వామ్య బంధనాల్ని తెంచివేయలేకపోయారు. కేంద్రం తనస్వాధీనంచేసుకుంటూ భూస్వాముల్ని ఆదుకుని రైతాంగాన్ని అణచివేయడంతోనూ. వర్గశక్తుల బలాబలాల్లో వచ్చిన తారతమ్యంవల్లనూ. అప్పుడప్పుడే ఆవిర్భవించుతూ అధికారం చేజిక్కించుకున్న బూర్జువావర్గపు తీయనికబుర్ల పలలో యిరుక్కొనడంవల్లనూ పోరాటపటిమ సన్నగిల్లి, బూర్జువావర్గపు హామీలతో తృప్తి చెందారు. అధికారం తిరిగి సామ్రాజ్యవర్గాన కూలిన శకమైంది.

ఉజ్జ్వలంగా జరిగిన ప్రజాతంత్ర పోరాటాలు. త్యాగాల భరితంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడడంతో ఉత్సాహం వెల్లివిరిసింది. జాతివిజాతీయానికి యిక ధోకాలేదన్న అభిప్రాయం ఏర్పడింది. పదులపై కాకుండా స్వాతంత్ర్యపైనే ఆధారపడి జీవితాల్ని బాగుచేసుకోవాలి.

తెలుగుజాతి సంతోషించింది. కాని అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు వారు తెలుగు ప్రజల ఆశలను అడియాసలు చేశారు.

తెలంగాణాకు జరిగిన అన్యాయం

వెనుకబడిన ప్రాంతాలు నిర్లక్ష్యం చేయబడ్డాయి. ప్రజాతంత్రవాదులు, కమ్యూనిస్టుపార్టీ ఎన్నిసార్లు హెచ్చరించినా ప్రయోజనం లేకపోయింది దొరతనానికున్న బ్రూట్ మెజారిటీతో ప్రతి చక్కనివ్రతిపాదననూ తిరస్కరించారు. పదవీవ్యామోహపరులూ, స్వప్రయోజన పరులూ, అధికారంలో చేరినప్పుడు ఏమేమి జరగాలో అన్నీ జరిగాయి. ఆర్థిక వక్షపాతం అవినీతి, లంచగొండితనం విపరీతంగా వ్యాపించాయి. తమ పదవుల నిమిత్తం కాంగ్రెసు వాదులు, తాము ప్రాతినిధ్యం వహించే వెనుకబడిన ప్రాంతాలను పణంగా పెట్టారు. విద్యా సౌకర్యాలు అవసరమైనంత పెంచలేదు. స్కూళ్ళు, కాలేజీలూ అందుబాటులో లేకా. ఫీజులభారం వల్ల, ఆర్థిక బరుగు స్థితిలోనూ విద్యావంతులు తక్కువై పోయారు. దానికి తోడు వున్న కొద్దిమందిలోనూ నిరుద్యోగులూ పుండరిడ్డవారు చాలా మంది వున్నారు. తెలంగాణా ప్రాంతపుపోస్టు తెలంగాణా వారికే పుండాలనే నిబంధన ఘోరంగా వుల్లంఘింపబడి, ఆంధ్ర ప్రాంతీయులు నింపివేయబడ్డారు. తమ తమ ప్రాంతీయులకు, ఆశ్రితులకు ఉద్యోగాల నిమిత్తం తెలంగాణా హక్కుల నిర్లక్ష్యం చేయబడ్డాయి. తెలంగాణా ప్రాంతపు అధికారులూ, కాంగ్రెసు నాయకులూ, తమ ప్రయోజనాల నిమిత్తం అధ్వరుల్ని, ఉద్యోగాల్లో నింపివేశారు. దానితో నిరుద్యోగుల్లో, విద్యార్థుల్లో, యువజనుల్లో తీవ్రమైన అసంతృప్తి బయలుదేరింది. రెండు ప్రాంతాల నిబ్బందికి విరోధీకరణవల్ల తెలంగాణా నిబ్బందికి తీవ్రమైన అన్యాయం జరిగింది. ఎన్నిసార్లు విజ్ఞప్తులు పంపుకున్నా ప్రయోజనం లేకపోయింది. దానితో ఉద్యోగుల్లోనూ అసంతృప్తి బయలుదేరింది. ప్రాజెక్టు సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యాలు, పరిశ్రమల్లోహద్దు గుణనియమైన అన్యాయంజరిగింది. తెలంగాణకు అదనపు నిధులు కేటాయించకపోగా తెలంగాణాలోని రిసోర్సుమీదనుండి (అంటే అధ్వంగా ప్రజలు చెల్లించిన పన్నులను, అభివృద్ధి పెట్టుబడివాడు.) ఆంధ్ర ప్రాంతంలో వినియోగించడంతో పరిస్థితి నానాటికి తీసికట్టు, నాగంబొట్టుగామారింది. పైగా తెలంగాణాలో ప్రాజెక్టులద్వారా భూములను అర్థికంగా బలపడిన ఆంధ్ర ప్రాంతీయులు కొనుక్కొన్నారు. పోటీలో తట్టుకోలేని తెలంగాణా రైతు ఆ భూములు వదలుకో వలసిరావడం భాదాకరమైంది. తెలంగాణాలోని భూముల కొనుగోలు వ్యవహారాలు "రీజినల్ కాన్సిలు" కంట్రోలు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ ఎవరూ ఖాతరు చేయలేదు. దాని పరిణామం రైతులలో కూడా అసంతృప్తి ప్రబుద్ధంగా ఉండి ఇప్పటి ఆందోళనపట్ల తాటస్థ్యంతో కూడిన సానుభూతిగా పరిణమించింది.

పోదంపాడువంటి బృహత్పథకం తెలంగాణాకు ప్రాణం వంటిది. అది నిర్మిస్తే తెలంగాణ అంతటికీ నీరు పారుదల సౌకర్యం ఏర్పడేది. 28 లక్షల ఎకరాల తెలంగాణాకు నీటి సౌకర్యం కలిగేది. కాని ఆ బృహత్పథకం నిధులు లేవనే కుంటిసాకుతో 4 వ వంతుకు కుదించబడి. 5½ లక్షల ఎకరాలకు మాత్రమే నీరందించే మామూలు ప్రాజెక్టుగా మార్చబడి, "వందపాండవులు మందంకోళ్ళు ..... సామెతలాగాఅయింది. నత్త నడక ప్రారంభించింది.

ఆంధ్ర ప్రాంతం వారి పెద్దన్నయ్య ధోరణి

వీటన్నిటికీతోడు ఆంధ్రుల పెద్దన్నయ్య ధోరణి అగ్నికి ఆజ్యమైంది. మేమే మీకు నిజాం బానిసత్వాన్నుండి విముక్తి ప్రసాదించామనీ, "మేము" లేకుంటే మీకు మనుగడే లేదనే ధోరణి అక్కడక్కడ. స్పష్టతకమయ్యింది. ఇక్కడి ప్రజల భాషా, స్థాయా కొన్నిసార్లు హేళనకు గురైంది. దానితో వెనుకబడినతనంనుండి ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ రోషంగా, ప్రతీకారేచ్ఛగా మారింది. ఇది సర్వేసర్వత్రా జరిగిందనికాదుకాని: అలాంటి చేయదగ్గంత తక్కువగామాత్రం లేదు.

పైవాటన్నిటితో తెలంగాణా అట్టుడికినట్టుడికింది. తమ హక్కులు నిర్దాక్షిణ్యంగా కాలరాచివేయబడ్డాయనీ, ఇదే సాగితే భవిష్యత్తులో పూర్తిగాదెబ్బతింటామనే చైతన్యం కలిగింది. తమ హక్కుల రక్షణకు తెలంగాణా ఆందోళన ప్రారంభించింది.

తెలంగాణా హక్కుల రక్షణ ఉద్యమం :

తెలంగాణాలోని విద్యార్థులూ, యువజనులూ హక్కుల రక్షణ ఉద్యమం ప్రారంభించారు. ఉద్యమం బలంగా సాగింది. ప్రభుత్వానికి జరిగిన అన్యాయాలకు నంతాయిష్ అడిగారు. ముందు తటపటాయించినా, ఉద్యమపు తాకిడికి లొంగితీరవలసి వచ్చింది.

"అభివృద్ధి ఒప్పందం" నిర్వయాలమేరకు ప్రభుత్వానికి చివరి అవకాశం వచ్చింది. విద్యార్థులు ఆందోళనను ఆపివేయాలనీ, అయుక్తప్రకారం 'ఒప్

విశాలాంధ్ర

1969 ఏప్రిల్ 3 గురువారం

మావో ఆలోచన దుష్ప్రభావం

ఒక తప్పుడు సిద్ధాంతం మనస్సును ఆవహించనేరాదు. ఆవహించినా, అది ఎన్నెన్ని విపరీతాలకు, అనర్థాలకు త్రోవ తీసినా ఆశ్చర్యం లేదు.

మావో ఆలోచనా విధానమే అధునిక మార్క్సిజమని నమ్మిన పార్టీ ఉగ్రవాద పార్టీ. ఈ సూత్రీకరణను ఆమోదించనందునే మార్క్సిస్టుపార్టీ నుండి వీరు చీలిపోయారు.

తిరిగి ఇప్పుడు వీరిలో వీరికి విభేదాలు వచ్చాయి. ఆంధ్ర ప్రదేశ్ ఉగ్రవాద శాఖతో, అఖిల భారత ఉగ్రవాద సమన్వయ సంఘం తెగతెంపులు చేసుకున్నది.

ఉభయులూ మావో ఆలోచనా విధానానికి నివాళులు యిస్తున్న వారే. ఎటు తిరిగి ఎన్నికలను బహిష్కరించాలనే నినాదం దేశ మంతటా ఒకేసారి ఇవ్వవలెనా కూడదా అన్న స్వల్పవిషయమై విభేదాలు వచ్చినట్లు వారి ప్రకటనలు తెలియ జేస్తున్నాయి.

ఇంతకంటె లోతైనా కారణాలు ఉండవచ్చు.

ఉగ్రవాదులు అంగీకరించకపోయినా, సాంస్కృతిక విప్లవం పేరుతో చైనాలో మావో సాగించిన అరాచకం అంతా, పార్టీలోని తన ప్రత్యర్థులను పదవీ భ్రష్టులను చేయటానికేనని ఇప్పుడు లోకం అంతా గుర్తిస్తున్నది. మావో వారసులైన ఉగ్ర వాదులలో, ముఠా తగాదాలు పరాకాష్టకు వచ్చాయని ఊహించటం కష్టం కాదు.

భారతదేశ పరిస్థితులకు, మావో ఆలోచన ఏ మాత్రం సరిపోదని, అసలు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని చీల్చటమే మావోపరమావధి అని నిర్ద్వంద్వంగా ఏడేండ్లక్రితమే భారత కమ్యూనిస్టుపార్టీ, స్పష్టం చేసింది. భారత్‌పై సరిహద్దు తగాదాను రెచ్చగొట్టిన మావో చర్యను నిశితంగా ఖండించింది.

ఆనాడు భారత్‌పై కాలు దువ్విన మావో, ఈనాడు సూటిగా, సోవియట్‌తోనే సరిహద్దు తగాదాను రెచ్చగొడుతున్నాడు. మావో భస్మాసుర హస్తం ఫలితంగా ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ ఘోర నష్టాన్ని పొందింది. ఒక వైపున సోవియట్‌తో కయ్యం పెట్టుకుంటూ మరొక వైపున హాంకాంగ్ జోలికెపోక, రహస్యంగా అమెరికాతో సంప్రతింపులు సాగిస్తూ, బాన్‌తో పరోక్ష నెయ్యం కొనసాగిస్తూన్న మావో ఆలోచనలోని దుశ్చింత, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ శ్రేయోభిలాషులందరుకీ ఆందోళన కలిగిస్తున్నది. ఉగ్రవాదులకు మినహా.

భారత పరిస్థితులకు ఏమాత్రం సరిపోని మావో ఆలోచనను అమలుజరపాలనే విఫల యత్నమే ఉగ్రవాద పార్టీలో నేడేర్పడుతున్న చీలికలకు కారణం. ఒక గ్రూపు కంటె మరొక గ్రూపు మావో ఆలోచనకు నిజమైన వారసులము మేమంటే మేమని, అహమహమికలతో చేస్తున్న ప్రకటనలు అత్యంత విచారకరం. ఉమ్మడి కమ్యూనిస్టుఉద్యమంలో ఒకప్పుడు ప్రముఖ పాత్ర వహించిన ఈ నాయకులు ఎండమావులలో నీటికై పరుగులెత్తేస్థితి అత్యంత శోచనీయం.

ఒకప్పుడు కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ స్థానం వహించిన ఆంధ్ర రాష్ట్రంలో నేడు విచ్ఛిన్నకర ధోరణులు, వేర్పాటుశక్తులు ప్రమాదకరమైన రీతిలో తలఎత్తుతున్నాయి.

ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సాధించుకున్న విశాలాంధ్రనే విభజించాలనే ఉద్యమాలు ప్రారంభమైనాయి. ఆశ్చర్యమేమంటే ఉగ్రవాదులలో కొందరు ఈ వేర్పాటుఉద్యమాన్ని సైతం ప్రగతిశీల ఉద్యమంగా భావించటం ఇక ఈ వైపరీత్యానికి అంతెక్కడ?

ఉగ్రవాద పార్టీలో నిజాయితీగల సభ్యులు, అనుచరులు ఇప్పటికైనా తమ ఆలోచన కాదు, ఆలోచనా రాహిత్యం, ఎక్కడకు త్రోవ తీస్తున్నదో గుర్తించగలరా?

రిప్రెంచిమెంటు స్వస్తికి డిమాండ్

విజయవాడ, బందరు, గుడివాడలలో ఉపాధ్యాయసభలలో

విజయవాడ, ఏప్రిల్ 1

1969 - 70 సంవత్సరంలో జూనియర్ కళాశాల స్థాపన, స్కూల్ ఫైనల్ రద్దు వగైరా చర్చల కారణంగా, సుమారు 5 వేలమంది ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది రిట్రెంచిమెంటుకు గురి అయే ప్రమాదం ఏర్పడింది.

ఎట్టి పరిస్థితులలోను ఉపాధ్యాయులను, ఇతర సిబ్బందిని రిట్రెంచి చేయరాదని కోరుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ నిలుపు మేరకు విజయవాడ, గుడివాడ, బందరు, సభలలో యీ క్రింది తీర్మానాలు చేశారు.

ప్రతిసెక్షన్‌లోను క్లాసు టీచరును నియమించాలి. ఎలిమెంటరీ (ప్రత్యేకంగా అప్పర్ ప్రైమరీ స్కూళ్ళలో క్లాసుటీచరు పద్ధతి ప్రవేశపెట్టాలి. సింగిల్ టీచరు స్కూళ్ళను హ్యూమన్ టీచరు స్కూళ్ళుగా మార్చాలి ప్రైమరీ తరగతులలో 1:30, 6, 7 తరగతులలో 1:35, 8, 9, 10 తరగతులలో 1:40 జూనియర్ కళాశాలలో తరగతులలో 1:60 ఇవ్వాయ విద్యార్థి నిష్పత్తి ఉండాలని తీర్మానించారు.

శ్రీ దుం. సూర్యనారాయణ అధ్యక్షతను విజయవాడలో జరిగిన సమావేశంలో శ్రీయుతులు ఎం.నాగేశ్వరరావు (అజాద్ మున్సిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు.) ఎ. పి. టి. యు. కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి, సిటీ టీచర్సు గిల్డు కార్యదర్శి శ్రీ వి. ధర్మారావు ప్రసంగించగా, సుబ్బయ్య వందన సమర్పణ చేశారు.

గుడివాడ సమావేశానికి శ్రీ వి. రామకృష్ణయ్య అధ్యక్షత వహించగా, శ్రీయుతులు సి. శ్రీరామమూర్తి, కె. నారాయణరావు ప్రసంగించారు. శ్రీ ఆనంత్ శాస్త్రి వందనసమర్పణ చేశారు.

బందరు సమావేశానికి శ్రీ సనక్కుమార్ అధ్యక్షత వహించగా, శ్రీ యుతులు పి. శ్రీరామమూర్తి, కె. లాలసుందరం, పి. రామచంద్రరావు, కె. వి. జగ్గారావు, పి శ్రీనివాసు, కె కనకరత్నం ప్రసంగించారు. శ్రీ జువ్వాల శ్రీహరిశాస్త్రి వందనసమర్పణ చేశారు.

తెలుగుజాతిని ముక్కలుచేయజూస్తున్న ప్రతీపశక్తుల్ని, విచ్ఛిన్నకుల్ని ఓడించాలి

సమైక్యతా రక్షణకు మేధావివర్గమంతా కదలాలని విజ్ఞప్తి

"తెలంగాణా విడిపోకపోతే తెలుగుజాతి మనుగడకే ముప్పు వస్తుంది"నేంత తీవ్రమైన హెచ్చరికలు వినవస్తున్నాయి. "ప్రత్యేక తెలంగాణా అనివార్యం" అంటున్నారొక పెద్దమనిషి. ఇంకొక పెద్దమనిషి "తెలంగాణాకు ప్రత్యేక ప్రతిపత్తి" కావాలని కోరుతున్నారు. "తెలంగాణా అభివృద్ధికి ఆంధ్రజిల్లాలు (ఆంధ్ర శబ్దం మొత్తం తెలుగుదేశానికి చెందేదయినా ప్రయోగం పరిమితార్థంలో వున్నందుకు క్షంతవ్యుణ్ణి) అడ్డంకి" అని నిష్కర్షగా తేల్చారు. తెలంగాణా ఉన్నతకాంక్షలనీ, తెలంగాణా రక్షకులనీ చెప్పుకుంటున్న పెద్దల ఆరోపణలు, సమాలోచనలు, సంప్రతింపులు, తెలుగుదేశపు కుట్రలు, కుహకాలూ అన్నీ నిరాటంకంగా సాగిపోతున్నాయి. తెలంగాణా విద్యార్థి పాఠశాల మానుకుని మారు మాసాలు కావస్తూంది. "తెలంగాణా సరస్సు" లంటూ తెరిపి లేకుండా ఏర్పాటుతున్నాయి. తెలంగాణా "ప్రజలంతా (అంతా ఎవరో వారికే తెలియాలి) చేస్తోటు కోరుతున్నారంటూ సదస్సుల నిర్వాహకులు ప్రకటనలు విడుదల చేస్తున్నారు. మెరవడం, నిరాహారదీక్షలు, రిలే నిరాహారదీక్షలు, రిల్లీయాత్రలు నానాగందరగోళంగా వుంది పరిస్థితి.

పన్నెండేళ్ళు. పన్నెండేమిటి? దాదాపు యిరువది సంవత్సరాలనుండీ పరిపాలన సాగిస్తూనే, తెలంగాణా అభివృద్ధింట్ల పీసమెత్తు శ్రద్ధచూపకుండా, తమ ప్రయోజనాలు నెరవేర్చుకొనడమే ధ్యేయంగా పెట్టుకొన్న ప్రబుద్ధులూ, మొదటినుండీ తెలుగుజాతి ఐక్యం గావడం సుతరామూ గిట్టని అన్యులూ, అధికారవర్గంలోని పంపకాలు, కుస్తీపట్లలో ఓడిపోయి వెనక్కి నెట్టబడిన పదభ్రష్టులూ, స్వార్థజీవులూ అంతా తెలంగాణా రక్షకులమంటూ బయల్దేరారు. వీరికి అదర్శప్రాయులుగా తయారైన పెద్దలలో చాలామంది, తెలంగాణేతరులు (అంటే ఆంధ్ర ప్రాంతంనుండి తరలివచ్చి స్థిరపడినవారు. దేశంలోని యితర ప్రాంతాలనుండి వచ్చినవారూ) కావడం విచిత్రంగా కనిపిస్తుంది. తమ పూర్వవైభవ ప్రాభవాల్ని నెమరు చేసుకున్నారో, లేక తెలంగాణా ప్రజలు తమనేమీ పట్టించుకోగూడదనో కాక తెలుగు జాతిని చీల్చి తమ ప్రయోజనాలు నెరవేర్చుకోదల్చారో కాని "కొత్తవైష్ణవునికి వంగనామా లెక్కువ"న్న సామెతను గుర్తుకు తెస్తున్నారు. తెలంగాణా ప్రజల కంటే కూడా తెలంగాణా ప్రయోజనాల రక్షకులైపోయారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఉమ్మడి శ్రేయస్సుతో అత్యంత ప్రమాదకరమైన చెలగాట మాడుతున్నారు.

పూర్వాపరాలు

తెలుగుదేశం అంటే అటు ఆంధ్ర ప్రాంతం, ఇటు తెలంగాణా ప్రాంతం అనాదికాలంనుండీ, మొన్న మొన్నటి వరకు అంటే నిజాం సర్కారు జిల్లాలన్నిటిని ఆంగ్లేయులకు ధారాదత్తంచేసే వరకు ఒకటిగానే వుండేవి. నిజాం కాలంలో గూడ మొదట కలిసేవున్నాయి అయితే పూర్వం చిన్న చిన్న సంస్థానాలుగా ఉన్నప్పటికీ తెలుగుదేశం అంటే మొత్తం ప్రాంతానికి వర్తించేది. కాకతీయుల కాలంలో ఒకే సామ్రాజ్యం క్రింద పు దేది. నిజాం పాలనలోనే చివరకు తెలుగుదేశం ముక్కచెక్కలైంది.

ఇటు నిజాం రాచరికంక్రింద తెలంగాణా ప్రజలూ అటు బ్రిటిషువారి వలసపాలనక్రింద సర్కారుజిల్లాల ప్రజలూ క్రూరంగా అణచివేయబడ్డారు. తెలుగుప్రజానాయిబృందులకూ, దమననీతికి గురయ్యారు. నిజాం ఫ్యూడల్‌వ్యవస్థను ప్రభువులైతే, ఆంగ్లేయులు విదేశీ పాలకులయ్యారు. ఇరువురు చేసింది - ఒకటే - తెలుగువజ్రాల్ని పీడించడం.

అసమానతల ఆవిర్భావం

కాని ఒక ప్రధానమైన తేడా వచ్చిపడింది. అది వ్యవస్థాగతమైన తేడా. నిజాం రాచరిక ఫ్యూడల్ వ్యవస్థను నిర్మిస్తే, ఆంగ్లేయులు తమ స్వప్రయోజనార్థమై అవలంబించిన విధానాలవల్ల పెట్టుబడిదారీ వ్యవస్థను పునాదులు వడ్డాయి. విదేశీపాలకులూ, దోపిడీదారులూ లక్ష్యంగా పెట్టుకున్నవాళ్ళయినప్పటికీ, ఫ్యూడల్ వ్యవస్థను కూల్చివేయడానికి, పెట్టుబడిదారీ వ్యవస్థను నాదులు నిర్మించడానికి ఆంగ్లేయులు అనుకోకుండానే కారకులయ్యారు.

ఈగిర్దారీ, దేశ్‌ముఖుల మధ్యయుగపు పీడనలో నిజాముపాలన తెలుగు ప్రజల్ని బానిసల్ని చేసింది. ఉర్దూ రాజభాష కావడంతో 'తెలుగు'స్థితి అధ్వాన్నమయింది. సంస్కృతి మంటగలసింది. వికాసం కాక పోతేమానె, వినాశంవైపు ప్రయాణించింది. గోల్కొండ గొట్టి పన్ను వసూలుచేయడమేతక్కు. వ్యవసాయదారునికి ఏ సౌకర్యాలూ కలిగించని కారణాన రైతు పురాతన పద్ధతుల్లో వ్యవసాయం చేయడం, తద్వారా పంపాయం అతి కొద్దిగావడం, వచ్చినదబ్బు జమీందార్లు, జాగిర్దార్ల శిస్తుకు సరిపోవడంతో రైతు దివాళా తీశాడు. వృత్తివనివారు ప్రోత్సాహంలేక దిగజారిపోయారు. దినదినగండంగా బ్రతికిన ప్రజ బానిస మన స్తత్వానికి అలవాటువడ్డారు. వెనుకబడిపోవడమే గాక, ప్రతిదానికీ "జీ హుజూర్" అనే స్థితి దాపురించింది. వ్యాపారరంగంలో మహారాష్ట్రులు, గుజరాతీలు సింధీలూ, ముస్లిములూ బలపడ్డారు. ఆర్థికవ్యవస్థపై పట్టు అత్యంగా నిజాము అత్మీయులకూ, జమీందార్లు, జాగిర్దార్లు అంగ్రేజులకూ చిక్కింది. తెలుగువాడు ప్రతిదీ ఆదుక్కోవలసిన దీనస్థితిలో పడ్డాడు. అన్యుల దయాధర్మాలపై ఆధారపడ్డాడు.

బాలాకాలంపాటు ఫ్యూడల్ ప్రభువుల అధికారం క్రింద మగ్గిన కారణంగా తెలుగువాడి జీవితం మోడువారిపోయింది.

ఆంధ్ర ప్రాంతంలో

ఆంధ్ర ప్రాంతంలో ఆంగ్లేయుల పాలన క్రింద కొంతవరకు ఫ్యూడల్ బంధనాల్ని సడలింప జేసుకున్నారు. ఇంగ్లీషువారు ఆదనపు పన్నులు రాబట్టడం కోసమైనా కొన్ని ఇరిగేషను సౌకర్యాలు కలిగించారు. ఆ ప్రాంతం భూములు సారవంతమైన డెల్టాలు గావటం కూడా ప్రధాన కారణమే. ఆంగ్లేయుల కవసరమున్న ముడి సరుకుల ఉత్పత్తికేంద్రం మారడంతో తెలంగాణాలో మాదిరిగా, "కుటుంబావసర సరుకుల" ఉత్పత్తిస్థానే, "అమ్మకానికి లేక మార్కెటికి సరకుల ఉత్పత్తి" సూత్రం ప్రవేశించింది వ్యవసాయం పరిశ్రమలకు అవసరమైన, ఎగుమతి కుద్దేశించిన వస్తువుల ఉత్పత్తిని ప్రారంభించింది భూస్వామ్య వ్యవస్థానే పెట్టుబడిదారీ వ్యవస్థకు పీఠాలు వడ్డాయి. మొదట దానికన్న సహజంగానే మెరుగైన వ్యవస్థ కావడంవల్ల అభివృద్ధి చెందింది. అన్నిరంగాల్లోనూ విధిగా, అనివార్యంగా మార్పు వచ్చింది. తన పాలనను సుస్థిర మొనర్చుకోవడం కోసమూ, ప్రజలతో సంబంధాలు మెరుగుగా ఏర్పరచుకోవడం కోసమూ ఆంగ్లేయులు ఇంగ్లీషును బలవంతంగా రుద్దడంతోపాటు, తెలుగు నేర్చుకొన్నారు. అందుకై అనువాదాలు చేయించారు. పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ పోదక సూత్రం "కష్టించి పనిచేయడం" ఆ ప్రాంత ప్రజల కబ్బింది. ఆంగ్ల విద్యా సంపర్కంతో వారి జాతీయత, కాస్త విజ్ఞానమూ అందుబాటులో కొచ్చాయి. వ్యవసాయంతోపాటు విద్యా, వైద్య సౌకర్యాలూ పెరిగాయి.

అయితే ఆంగ్లేయ పాలన క్రింద కూడా అన్ని భాగాలూ (ప్రాంతాలు) సమానత్వంలో లేవు. సారవంతమైన డెల్టా ప్రాంతాలు మాత్రమే అభివృద్ధి చెందాయి. రాయలసీమ, శ్రీకాకుళం ఏజెన్సీప్రాంతాలవంటి వాటిస్థితిలో మార్పేమీ రాలేదు. వెనుకబడే వున్నాయి అనడేకాదు, ఈనాటివరకూ.

దీనితో తెలంగాణా ఆంధ్ర ప్రాంతాల మధ్య గణనీయమైన తేడా వచ్చింది, తెలంగాణా పూర్వపు ఫ్యూడల్ దశలోనే వుండి దుర్భరజీవితంలో వుంటే ఆంధ్రప్రాంతం ఆ బంధనాల్ని సడలించుకుని ఆంతకంటే అభివృద్ధికరమైన పెట్టుబడిదారీ బంధనాల్లోకి ప్రవేశించింది.

తెలంగాణా విముక్తి

భారతదేశ స్వాతంత్ర్యోద్యమ విజయంతో ఆంధ్ర ప్రాంతంలోని తెలుగు ప్రజలు స్వతంత్ర భారతంలో భాగమయ్యారు. కాని హైదరాబాద్ ప్రాంతంలోని తెలుగు ప్రజలు నైజాం ఫ్యూడల్ రాజరికం క్రిందనే ఉండిపోయారు.

తెలంగాణా తన తోటిప్రజల విజయంతో ఉత్తేజం పొందింది. దుర్భర నిరంకుశత్వానికి తెలుగునాడు అన్యులక్రింద అణగిమణగి వుండడానికి వ్యతిరేకంగా తెలుగుజాతి పునర్వికాసంకోసం, ఆంధ్ర మహాసభ నేతృత్వంక్రింద విముక్తి పోరాటం ప్రారంభమైంది.

[మిగతా 3 వ పేజీలో]

ఒక ప్రభుత్వోద్యోగి

రాళ్ళవర్షం వలన పంటలకు నష్టం

సూర్యాపేట తాలూకా పలుగ్రామాల్లో సహాయ కార్యక్రమాలకై కమ్యూనిస్టు నాయకుని విజ్ఞప్తి

సూర్యాపేట, ఏప్రిల్ 1

సూర్యాపేట తాలూకాలో పలు గ్రామాలలో ఇటీవల పడిన రాళ్ళవర్షం (వడగళ్ళ వర్షం) వలన పండిన పంట పూర్తిగా ధ్వంసమైంది. పశువులకు మేత బొత్తిగా లేకుండా పోయింది. పరిస్థితులు కటకటగా వున్నాయి. కాన వెంటనే ప్రభుత్వం సహాయ కార్యక్రమాలు చేపట్టాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జి. పిచ్చిరెడ్డి నేడొక ప్రకటనలో కోరినారు.

సూర్యాపేటతాలూకా. గ్రామాలైన నరాగారం, దేవరనేని, కొత్తపల్లి,వర్సాచెంపెల్లి. బొల్లంపెల్లి మొదలగు గ్రామాలలో మార్చి 20 న రాళ్ళవర్షం పడి కోతకు వచ్చిన పరిపంట పూర్తిగా ధ్వంసమై పోయినది. చెట్ల ఆకులు సహితం లేకుండా రాలిపోయినవి. పశువులకు మేపుటకు గడ్డికూడ లేకుండా కొన్ని పొలాలలో విరిగిపోయినది. ఈ గ్రామాలలోనాన కాలమువర్షములేకనాల్గవంతుతరికూడ నీళ్ళు కాలేదు. వేసవి బావులఆధారముతో రైతులు అనేకనష్టాలు భరించి నీళ్ళము చేసినారు. రేపో మాపో కోసుకొని తినగలమని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో ప్రకృతి వైపరీత్యం వలన కనివిని ఎరుగని నష్టం జరిగినది, వర్షకాలం పంటలులేకనే రెండు మూడు మాసాంక్రితం అనేకమంది వ్యవసాయ కూలీలు, మరియు పేద రైతులు నాగార్జునసాగర్ క్రిందికి, మరికొంత మంది విజయవాడకు పైగ్రామాలనుండి వలస వెళ్ళారు. ప్రస్తుతం ఇప్పటవున్న వ్యవసాయ కూలీలుకూడ ఏమిటని రోజని స్థితి ఏర్పడి నష్టములుంటున్నారు. పశువులకు మేత కొరత ఏర్పడినది, ప్రజలకు తిండి గింజలు సరిగా దొరుకుటలేదు రైతులుమేము ఎలా జీవించాలని ఆందోళన చెందుతున్నారు దీనికితోడు మంచినీటి ఎద్దడి కూడ ఏర్పడినది. బావులలో పూడికలు తీస్తే బండలు బయట పడినవి. యిలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే యీ క్రింది చర్యలను గైకొనాలని కోరుచున్నాను.

వెంటనే గ్రామాల్లో చౌకదాన్య డిపోలను తెరవాలి.

రైతులకు శిస్తువసూలుచేసి బావుల-త్రవ్వకమునకు ఉచిత రుణసౌకర్యం కల్పించాలి, పంటలు నష్టపడ్డవారికి, తక్కావీ. ఇతర బ్యాంక్ ఇకాయి వసూళ్ళను వెంటనే అపు చేయాలి.

వ్యవసాయ కూలీలకు పనివిధిగా పనులు కల్పించాలి.

మంచినీటి ఎద్దడిని తొలగించుటకై వెంటనే డ్రిల్లింగ్ మిషన్ను పంపించి, బావులను లోతుచేయించాలని కోరుతున్నాము.

పి. డబ్ల్యు. డి. సూపర్‌వైజర్ బదిలీకై డిమాండ్

కరీంనగర్, ఏప్రిల్ 1

కరీంనగర్‌లో రోడ్లు, అండ్ బిల్డింగ్సు (పి డబ్ల్యు డి.) శాఖ సూపర్‌వైజరు రాందెడ్డి 12 మంది మొబైల్ గ్యాంగు పనివారికి వేతనాలు యివ్వడంలో మోసంచేసి ఒక్కొక్కరి వద్దకు. 100 చొప్పున కాజేశాడు. నెమలకొండ కార్మికులవద్దకు. 90 లు కాజేశాడు.

ఈ మోసాన్ని హైవేస్ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి.సిద్ధిరాం గ్రహించి, కార్మికులకు యివ్వవలసిన సొమ్ము వాపసు యివ్వించాడు. ఇంకా నెమలకొండ కార్మికుల వద్దనుండి తన్నుకొనిన డు. 90 లు వాపసు యివ్వాల్సివుంది. డిసెంబరు 20 నపై విషయాలు అధికార్లకు తెలిసినా. యింతవరకు విచారణ జరపలేదు. సూపర్‌వైజర్ రాందెడ్డిని వెంటనే బదిలీచేసి తగు చర్యలు తీసుకోవలసిందిగా సిద్ధిరాం డిమాండ్ చేశాడు.

తెలంగాణా సర్వీస్‌లలో నాన్ ముల్కీలు

విద్యామంత్రి ప్రకటన

నిజామాబాదు, ఏప్రిల్ 1

తెలంగాణా ప్రాంతంలో అత్యంతకొద్ది నర్సులు, స్టెనోగ్రాఫర్లను లెక్కలోకి తీసుకోక పోయినట్లయితే తెలంగాణా ప్రాంతంలోని సర్వీసులలో తెలంగాణా యేతరులు 1 శాతంకన్న ఎక్కువ లేరని విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ ప్రకటించాడు.

ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కలిగించడానికి నిజామాబాదులో ఉపాధ్యాయుల శిక్షణా కళాశాల నెలకొల్ప బడుతుందని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో 82 వేల మంది ఉద్యోగ బంధగా మార్కియేతరులు 5 వేల మంది మాత్రమే వున్నారని ఆయన చెప్పాడు.

మంత్రిపై కోడిగ్రుడ్లు

తెలంగాణా రక్షణల అమలుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను పెద్ద బహిరంగ సభలో విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వివరిస్తూండగా, ఆయనపై ప్రత్యేక తెలంగాణా వాదులు టోమాటోలు, కోడిగ్రుడ్లు విసరినారు.

ఈ సందర్భంగా 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఢిల్లీ ఇర్విన్ ఆసుపత్రి నర్సుల సమ్మె

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ఇర్విన్ ఆసుపత్రిలో కొందరు నర్సులపై చేయి చేసుకున్నారనే ఆరోపణపై నిరసన తెలియజేస్తూ ఆసుపత్రికి చెందిన 500 లు మంది నిబ్బంది నర్సులు నేటి ఉదయం సమ్మె ప్రారంభించారు.

ఆసుపత్రిలో తీవ్ర గాయాలతో చేర్చబడ్డ ఒక వ్యక్తి నర్సుల నిర్లక్ష్యంవల్ల మరణించాడని. ఆ రోగి బంధువులు ఆసుపత్రిలో ప్రవేశించి ఒక మగ నర్సు, ఆడ నర్సుపై దౌర్జన్యం చేశారు.

కోపోద్రిక్తులైన ఈ వ్యక్తులు ఆసుపత్రి సామాగ్రి, గాజుకిటికీలు ధ్వంసంచేశారు 12 మంది నర్సులు ప్రాణాలు చేతపట్టుకుని పారిపోయారు.

రు.5 వేలు పార్టీ నిధి వసూలు

బాపట్ల తాలూకా పార్టీ నిర్ణయం

బాపట్ల, ఏప్రిల్ 1

తాలూకా మొత్తంమీద రు. 5 వేలు పార్టీనిధి వసూలు చేయాలని బాపట్ల తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల జనరల్ బాడీ సమావేశం నిశ్చయించింది.

బాపట్ల తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశం ఇటీవల జరిగింది. 15 గ్రామాలనుండి 80 మంది హాజరయ్యారు. సమావేశమునకు శ్రీ అంబోతుల నారాయణఅధ్యక్షత వహించారు.

వివిధ గ్రామాలనుండి వచ్చిన శాఖా కార్యదర్శులు గ్రామాలలోని పరిస్థితులు వివరించారు.

రాబోవు పంచాయితీ ఎన్నికలలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని రావాల్సిన అవసరం గురించి సమావేశం చర్చించింది.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పెడవల్లి శ్రీరాములు తెలంగాణా ఆందోళన గురించి వివరంగా రిపోర్టు ఇచ్చారు. ఆతర్వాత తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శికూడా ప్రసంగించారు.

ఏప్రిల్ 10 వ తారీఖు లోపు గ్రామశాఖ మహాసభలు పూర్తి చేయాలని, 20 వ తారీఖు లోపు పీ.రాం, బాపట్ల ఎట్టణ మహాసభలు జరుపాలనీ, ఏప్రిల్ 26, 27 తారీఖుల్లో తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ కారంచేడులో జరపాలని నిర్ణయాలు తీసుకోబడినవి.

కోడూరు సర్పంచ్‌పై కేసు కొట్టివేత

మైలవరం, ఏప్రిల్ 1

కృష్ణాజిల్లా మైలవరం సమితి కోడూరు గ్రామంలో గత సంవత్సరం కోడూరు సర్పంచ్ శ్రీ కన్నేపల్లి శేషంరాజు, సూరనేని వెంకట్రామయ్య (ఎద్దుతులు 40 మందిపై మైలవరం పోలీసుస్టేషనులో పెట్టిన కేసులను సస్పెన్షన్ అసిస్టెంటు సెక్యూరిటీ శ్రీ యు. నేతు మూడవరావు మార్చి 28 న కొట్టివేశారు.

ఈ కేసులో ప్రాసిక్యూటరు శ్రీ వి. రాజశేఖర్‌రావు మద్దాయిల తరపు శ్రీ యు. వి. పాండురంగారావు, శ్రీ వి. రాజశేఖరరావు వాదించారు.

రాజమండ్రి వార్తలు

రాజమండ్రిలో సాహితీ స్రవంతి స్థాపన

రాజమండ్రి, ఏప్రిల్ 1

రాజమండ్రి పట్టణంలోని వజువుల రచయితల సమావేశం మార్చి 29 న లలితాలాడ్జిలో శ్రీ పోతుకూచి సూర్యనారాయణ అధ్యక్షతను జరిగింది.

శ్రీ రానువా రచయితల సమావేశ ఆశయాలను వివరిస్తూ నట్టణంలోని వజువుల రచయితల మధ్య సంబంధాలను ఏర్పరచి పరిచయంచేసి రచయితల రచనలను వెలుగులోకి తీసుకు రావడం ధ్యేయమన్నారు.

శ్రీ పోతుకూచి సూర్యనారాయణ మాట్లాడారు.

శ్రీ సహదేవ సూర్యప్రకాశరావు యువ రచయితలు క్రొత్త భాషా విన్యాసాలతో భావాలతో రచనలను సాగించాలన్నారు.

శ్రీ ఆర్.ఎం. వల్లా "మాదుతమ్ముడూ!" అన్న గేయాన్ని చదివాడు. శ్రీ మహతి రచయితలు రచనా విపాసను పెంపొందించుకుని దేశోద్యుదయానికి రచనలు చేయాలన్నారు.

అనంతరం వజువుల రచయితలు శ్రీయుతులు యరసూరి మల్లికార్జునరావు, ఎ. కె. వి. ప్రసాదరావు, బి. వి. రత్నం, గాజుల సుబ్బారావు, యల్లా రామబ్రహ్మం, యడ్ల వెంకటాజీ, జి. బుచ్చిబాబు, వి. వి. సీతారామశాస్త్రి, ఎ ఎల్. భాస్కరరావు, వసునేమి, ఎన్. వి. ఎల్. ఎన్. ప్రసాదం, వరదా బ్రహ్మానందం, మోపాడ, రానువా అప్పాజీ, కె. వి. ఎస్. వలంగారలు తాము రచించిన గేయాలను చదివారు.

అనంతరం రాజమండ్రిలో రచయితల సంఘాన్నిసాహితీ స్రవంతి పేరుతో ఏర్పరచడానికి శ్రీయుతులు మహతి (కన్వీనర్) అప్పాజీ, రానువా వరదా బ్రహ్మానందం, టి. వి. రత్నం బుచ్చిబాబుగార్లతో అడ్‌హాక్ కమిటీని, శ్రీయుతులు ఆర్. ఎం. వల్లా, యరసూరి మల్లికార్జునరావు, పోతుకూచి సూర్యనారాయణమూర్తి, సహదేవ సూర్య, కాశరావు, మహీధర జగన్మోహనరావు, త్రొవ్వేటి సీతారామాంజనేయులు, మారిపెట్టి నాగేశ్వరావుగార్లతో ఒక సలహాసంఘాన్ని ఎన్నుకున్నారు.

మార్వాడీ పర్తక సంఘంవారి భవన ప్రారంభోత్సవం

రాజమండ్రి మార్వాడీ గాజుల వర్తక సంఘంవారు 6,000 రూపాయల కర్చుతో ఇటలి కోటివల్లి బస్ స్టాండులో నిర్మించిన ఒక చిన్న భవనంలో మహావీర జయంతి సందర్భంగా మార్చి 31 ఉదయం రాజమండ్రి మునిసిపల్ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు మంచినీళ్ళ చలివేంద్రాన్ని ప్రజా సౌకర్యంకోసం నేటి ఉదయం ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ కొవ్వూరి నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో స్వామి, కారుణ్యానంద, గుంటూరు జీవరక్షక సంఘ కార్యదర్శి శ్రీ పీలా రామకృష్ణగారలు మహావీరుని ఆశయాలను గురించి ప్రసంగిస్తూ ఈ మండువేసంగిలో ప్రజాసౌకర్యం కోసం రాజమండ్రి మార్వాడీ గాజుల వర్తక సంఘంవారు చలివేంద్రాన్ని తెరవడాన్ని ప్రశంశించారు.

సంఘకార్యదర్శి శ్రీ ఎస్. మోహన్‌లాల్ జైన్ వందన సమర్పణ చేశారు.

టవున్ ప్లానింగ్‌పై బహిరంగసభలో విమర్శ

కోటగుమ్మంవద్ద మార్చి 30 న శ్రీ బుద్ధవరపు సూర్యనారాయణమూర్తి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు జి. ఎస్. బాలాజీదాసు, తులసి గంగాధర రామారావు, జువ్వాది గంగరాజు, రామకూర శ్రీనివాసరావు, అల్లాడ సింహాచలం ప్రభృతులు మునిసిపల్ అధికార్లు, మునిసిపల్ కౌన్సిలు ముఖ్యంగా అధికార పక్షానికి చెందినవారు ప్రజా సౌకర్యాలు కలిగించడంలో చిత్తశుద్ధితో పని చేయడం లేదని ఇతర అభివృద్ధి కార్యక్రమాలేలా వున్నా కనీసం మంచినీటి సౌకర్యాన్నికూడా కలిగించలేకపోతున్నారని. టౌను ప్లానింగ్ శాఖ ఎట్టి అనువులో లేకుండా శ్వేతగా ఆ శాఖను తమ స్వంత వ్యాపారంగా వారు చూసుకుంటున్నారని విమర్శించారు.

జట్టు లేబర్ యూనియన్ సభ్యుని అకాలమృత్యు

రాజమండ్రి జట్టులేబర్ యూనియన్ సభ్యుడు పాలూరి చంద్రరావు అనే కార్మికుడు మార్చి 30 న తాను పనిచేసే శ్రీ కంకటాల సూర్యనారాయణ కొట్లో అటకయెక్కి బూజు దులుపుతుండగా

10 కోట్లతో ఎరువుల రుణ కార్పొరేషన్

ఈ ఏడాదిలో నెలకొల్పే యోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

రు. 10 కోట్ల పెట్టుబడితో ఒక ఎరువుల రుణ గ్యారంటీ కార్పొరేషన్ స్థాపించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

ఎరువు విక్రయ సంస్థల విషయంలోను, ఇతర వ్యవసాయ పెట్టుబడుల విషయంలోను ఆర్థిక సంస్థల రుణాన్ని ఇచ్చేందుకు గాను ఈ కార్పొరేషన్ గ్యారంటీ, రీ ఫైనాన్సు పథకాలను నడుపుతుంది. ఈ కార్పొరేషన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏర్పాటు చేయబడుతుంది.

ఎరువుల సంస్థలకు సహకార బ్యాంకులు, ఇతర బ్యాంకులు యిచ్చే రుణాలకు ఈ కార్పొరేషన్‌నుంచి హామీ లభించగలదు. ఒకవేళ హామీని రద్దుచేసుకునే పక్షంలో, నష్టం వాటిల్లినప్పుడు, కార్పొరేషన్ యీ నష్టంలో 85 శాతం గరిష్ట పరిమితి మేరకు భరించగలదు.

కార్పొరేషన్ నుండి రీఫైనాన్సింగ్ సౌకర్యాలు సహకార బాంకులకు, ఇతర బ్యాంకులకు ఎంతో ఉపయోగకారిగా వుంటాయి. రిజర్వుబ్యాంక్ ఈ కార్పొరేషన్ పెట్టుబడిలో 60 శాతం వరకు భరిస్తుంది. తరువాత కేంద్ర ప్రభుత్వం 10 శాతం, స్టేట్‌బ్యాంకు 5 శాతం, దేశంలోని ప్రధాన బ్యాంకులు, సహకార బ్యాంకులు 25 శాతం పెట్టుబడిని సమకూర్చగలవు.

రాష్ట్రానికి కేంద్ర అధికార బృందం

గురువారంనాడు హైదరాబాదు రాక

హైదరాబాద్, ఏప్రిల్ 1

తెలంగాణా ఆందోళన నందర్భంగా తలెత్తిన ఉద్యోగ, తదితర సమస్యలను పరిష్కరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం కేంద్ర హోమ్ కార్యదర్శి శ్రీ పి. వి. సింగ్ నాయకత్వంలో ఒక అధికార బృందం గురువారంనాడు ఇక్కడకు రానున్నది.

ఈ బృందంలో హోమ్, ప్రణాళిక, ఆర్థిక మంత్రిత్వ శాఖల అధికారులుంటారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు నేడు పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

ఇటువంటి బృందాన్ని ఒకటి పంపడం ద్వారా రాష్ట్రానికి కేంద్రం సహాయం చేస్తుందని ప్రధాని ఇటీవల ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రితో పేర్కొన్నారు.

కృష్ణా-గోదావరి వివాదంపై చర్చలు

ఈనెల 3 వ తేదీన

హైదరాబాద్, ఏప్రిల్ 1

కృష్ణా, గోదావరి నదీజలాల వివాదంపై ఈ నెల మూడవ తేదీన ఢిల్లీలో చర్చలు జరుగుతాయి.

అంతరాష్ట్ర వివాదాన్ని ఒక ట్రిబ్యునల్‌కు నివేదించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ చర్చలద్వారా పరిష్కారానికి ఉన్నప్రధానాంశాలను చర్చిస్తారు.

3 వ తేదీ చర్చలలో పాల్గొనే నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు ఢిల్లీ వెడుతున్నారు. తిరిగి ఏడవ తేదీన రాష్ట్రానికి చేరుకుంటారు.

శ్రీ చెన్నారెడ్డి పిటిషన్ త్రోసివేత

ఎన్నికల ప్రధానాధికారిచే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి పార్లమెంటు సభ్యత్వానికి, రాష్ట్ర అసెంబ్లీ సభ్యత్వానికి అనర్హులంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తొలగించడలసిందిగా శ్రీచెన్నారెడ్డి పెట్టుకున్న పిటిషన్‌ను ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ఎస్. పి. సేన్‌వర్మ త్రోసిపుచ్చారు.

ఎన్నికలలో అవినీతి తర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థకే విరుద్ధమని శ్రీ సేన్ పేర్కొన్నారు.

సాధారణ నేరాలకన్న, అవినీతి తర్యలకు దిగడం ప్రజాస్వామ్యానికి, జాతి సమగ్రతకు ఎంతో ముప్పు అన్నారు.

దేశంలో ఎన్నికల విధానానికి, ప్రజాస్వామ్య ప్రయోజనాల దృష్ట్యా, డాక్టర్ చెన్నారెడ్డి పిటిషన్ అంగీకరించడం భావ్యం కాదన్నారు.

దినేష్‌సింగ్‌తో పాక్ రాయబారి భేటి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ సకాత్ హైదర్, భారత విదేశాంగశాఖ మంత్రి శ్రీ దినేష్‌సింగ్‌ను నిన్న కలుసుకున్నారు.

అధ్యక్షుడుగా జనరల్ యాహ్యాఖాన్ పదవిని చేపట్టిన తరువాత పాకిస్తాన్‌లో ఏర్పడిన పరిణామాలను గురించి శ్రీ హైదర్ తెలియజేసినట్లు తెలుస్తోంది.

పాకిస్తాన్ అంతరంగిక విషయాలలో జోక్యం కలిగించుకునే ఉద్దేశ్యం భారతదేశానికి లేదని, పాకిస్తాన్ ప్రజాస్వామ్యాన్ని ఎన్నుకునే బాధ్యత అక్కడి ప్రజలదేనని గతవారం పార్లమెంటులో శ్రీ దినేష్‌సింగ్ తెలియజేశారు.

'ఉపాధ్యాయ వాణి' ఆవిష్కరణ

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్టర్డ్) అధికార మాసపత్రిక

విజయవాడ, ఏప్రిల్ 1

రాష్ట్రంలో విద్యారంగానికి అందులో ప్రాథమిక ఉపాధ్యాయులకు సంబంధించిన పత్రికలులేని లోటును ఉపాధ్యాయవాణి తీర్చగలదన్న ఆశాభావాన్ని నేడిక్కడ ఉపాధ్యాయవాణి ప్రథమ పత్రిక ఆవిష్కరణ సభలో ప్రసంగిస్తూ పలువురు వక్తలు వ్యక్తపరిచారు.

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్టర్డ్) కార్యాలయ ప్రాంగణంలో ఫెడరేషన్ ఆధ్వర్యాన ఏర్పరచబడిన ప్రత్యేకోత్సవ సభను విజయవాడ మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి శ్రీ ప్రేమ్‌చంద్ ప్రారంభించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెడరేషన్‌కు తన పూర్తి సహకారాన్ని ప్రకటించారు.

ఫెడరేషన్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయవాణి ప్రథమ సంచికను ఆవిష్కరించిన శ్రీ కందుకూరి రామభద్రరావు ప్రసంగిస్తూ అత్యుత్తమ పత్రికకు ఉండాల్సిన లక్షణాలన్నీ వివరించి అవన్నీ ఈ పత్రికలో పూర్తిగా ఉన్నాయనీ పత్రికను అందంగా తేవటం వల్లనే పాఠకులను పెంచుకోగల్గుతామన్న నూచన లిచ్చారు.

అధ్యక్షత వహించిన శ్రీ వి. వి. కృష్ణారావు (చిలకలూరిపేట కళాశాల ప్రిన్సిపల్) ప్రసంగిస్తూ విద్యారంగంలో సాధక బాధకాలను నిత్యం ఎదుర్కొనే ఉపాధ్యాయుడు తన సమస్యల పరిష్కారాన్ని గురించి పోరాడటం మాత్రమే గాక విద్యాప్రణాళికలలో గల అవక తవకలను దూషహంపేందుకు కూడా దీక్షవహించి పోరాడాలని ఉద్బోధించారు. విద్యారంగం చెడిపోతే ఒకరంగానికి నాయకత్వం లోపించగలదని హెచ్చరించారు.

విద్యార్థి లోకంలో అశాంతిని ప్రస్తావించి వారి సమస్యల పరిష్కారానికూడా ఉపాధ్యాయులు పాటుపడాలన్నారు.

ప్రగతి సంపాదకులు శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు మాట్లాడుతూ దేశ స్వతంత్ర సాధనకు పూర్వం సమిష్టి ప్రయోజనాలకోసం పత్రికలు పాటుపడేవిధానం వుండేదనీ, అయితే పెట్టుబడిదారీ వ్యవస్థపెరిగిన ప్రస్తుతస్థితిలో స్వప్రయోజనంకోసంమాత్రమే పాటుపడటం జరుగుతోందని తెలిపారు.

ఉపాధ్యాయులుగా ప్రతిజేవాళ్ళంతా ఒక సంఘంగా వున్నప్పుడే సంఘ శక్తి ఎంతో దృఢతర మౌతుందనీ, ఆ రోజు రావాలని కాంక్షించాలని చెప్పారు.

శ్రీయుతులు తుర్పాటి కుటుంబరావు, ఏడిద కామేశ్వరరావు, కవులూరు వెంకటేశ్వరరావులు ప్రసంగిస్తూ పత్రికా నిర్వహణలో ఇబ్బందుల్ని పత్రికా అవసరాల్ని గూర్చి వివరించారు.

అంతకుముందు శ్రీ వి. వి. సుబ్బారావు పత్రికా ప్రారంభోత్సవ సందర్భంగా వచ్చిన సందేశాలను చదివారు. శ్రీ నాగముని వందన సమర్పణ గావించారు.

ప్రధానితో శ్రీ నందా భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని మాజీ దేశీయాంగ మంత్రి శ్రీ నందా నిన్న కలుసుకున్నారు.

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీలో చర్చ

తెలంగాణా సమస్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

వచ్చే శుక్రవారంనాడు సమావేశం కానున్న కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో తెలంగాణా సమస్యతర్చకు రానున్నది.

ఈ విషయాన్ని శ్రీ నిజలింగప్ప తెలియజేస్తూ ప్రత్యేక తెలంగాణావల్ల తన వ్యతిరేకతను పునరుద్ఘాటించారు.

రాష్ట్రాన్ని ముక్కలుగా చేయాలని తెలంగాణాలోని ఎక్కువమంది ప్రజలు కోరడం లేదని, రాష్ట్రంలో తమ ప్రాంత అభివృద్ధిని మాత్రం నిర్లక్ష్యం చేగరని వారుభావిస్తున్నారన్నారు.

మిగతా ఆంధ్ర ప్రాంత ఆర్థిక స్థాయికి తెలంగాణాను తీసుకురావడానికి చేయవలసిన కృషి అంతా చేయాలన్నారు.

ఉద్యోగ విషయాలకు తనంత ప్రాధాన్యత ఇవ్వడంలేదని, తెలంగాణా ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే చేపట్టాలని తాను కోరుతున్నానని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీసమావేశానికి శ్రీ నిజలింగప్ప, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని హాజరవుతారు.

కేంద్రానికి లక్ష్మణ్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 1

తెలంగాణా సమస్యకురాజకీయ పరిష్కార మార్గాన్ని కనుగొనటంలో కేంద్ర నాయకులు ఇంకొంత మాత్రం ఆగు చెయ్యరాదని మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడొక ప్రకటనలో తెలియజేశారు.

మంత్రిపదవికి రాజీనామా యిచ్చిన తమ పరి శ్రీ లక్ష్మణ్ జరిపిన యీ నాల్గవ పత్రికా విలేకరుల సమావేశంలో తెలంగాణా సమస్యకు సంతృప్తి కరమైన రాజకీయ పరిష్కార మార్గాన్నికనుగొనకుండాఆగుచేస్తున్న ముఖ్యమంత్రి నిర్లక్ష్య ధోరణిని విమర్శించారు.

తన నియోజకవర్గ ఓటర్లు కోరినట్లయితే శాసనసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చెయ్యటానికి తాను సర్వసిద్ధంగా ఉన్నట్లు శ్రీ లక్ష్మణ్ చెప్పారు.

తెలంగాణా అదర్శాన్ని బలపరచకపోయినట్లయితే పంచాయితీ రాజ్ సదస్సుల్లోను, ప్రజాసంస్థల సదస్సుల్లోను ఉన్నవారు, శాసన సభ్యులు తమ పదవులకు రాజీనామా లిచ్చి తిరిగి ఎన్నికలకు నిలబడాలని ఒత్తిడి చెయ్యాలని శ్రీ లక్ష్మణ్ సలహా యిచ్చారు.

కేంద్ర నాయకులు తెలంగాణాలో పర్యటించి, అక్కడ ప్రజాభిప్రాయాన్ని పరిశీలించి. యీ సమస్యకు రాజకీయ పరిష్కార మార్గాన్ని కనుగొనాలని అయనవిజ్ఞప్తిచేశారు

వాగ్దానాలఅమల్లో కాంగ్రెసు వైఫల్యం

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో శ్రీ మోహన్ థారియా తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

పది అంశాలుగల కాంగ్రెసు ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరపడంలోను, ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలను నిర్వర్తించడంలోను కాంగ్రెసుపార్టీ ఘోరంగా వైఫల్యం చెందిందని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో శ్రీ మోహన్ థారియా నిన్న ఇక్కడ తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెసుపార్టీ, పార్టీ స్థాయీ సంఘాలను ఏ విధంగా సమర్థవంతంగా పనిచేసేట్టు చేయాలన్న అంశంపై చర్చలు జరిపే నిమిత్తం ప్రధాని నివాస గృహంలో ప్రత్యేకంగా ఈ సమావేశం ఏర్పాటుచేయబడింది.

శ్రీ మోహన్ థారియా చేసిన ఆరోపణలను శ్రీయుతులు చంద్రజిత్ యాదవ్, శశిభూషణ్ బలపర్చారు.

ఆర్థిక కార్యక్రమాన్ని కాంగ్రెసు పార్టీ ఆలక్ష్యం చేయడంలేదని మాటిని వత్తరంగా అమలు జరపడానికి ప్రయత్నాలు జరుపుతున్నదని శ్రీమతి గాంధి శ్రీ మోహన్ థారియాకు హామీ ఇచ్చారు.

ప్రభుత్వ నాయకులు, కాంగ్రెసు సంస్థకలసి సమావేశమై, కాంగ్రెసు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడానికి కొన్ని నిర్ణయాలు చేస్తే బాగుంటుందని శ్రీ థారియా సూచించారు.

ప్రధాన ఆర్థిక కార్యక్రమాలను నాయకులు గాలికి వదిలివేసినప్పుడు లేని దాన చిన్నచిన్న విషయాలను క్రమశిక్షణా చర్య అంటూ హడావుడి చేస్తున్నారని శ్రీ థారియా వ్యాఖ్యానించగానే సమావేశంలో కొంత కలకలం వ్యాపించింది.

ఆనమానతలను తొలగించడం, సోషలిస్టు లక్ష్యాలను సాధించడం మొదలైన విషయాలను గురించి పార్టీ ఆర్థిక కార్యక్రమంలో వివరించడం జరిగిందని శ్రీ శశిభూషణ్ తెలియజేశారు.

హరిజనుల, వెనుకబడిన తరగతుల స్థితిగతులను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

ఆర్థిక కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు జరుపుతున్న తీరుపై నిరంతరం సమీక్ష జరపాలని శ్రీ చంద్రజిత్ యాదవ్ సూచించారు.

గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో ఎయిర్ కండిషన్

హైదరాబాద్, ఏప్రిల్ 1

ఏప్రిల్ 4 వ తేదీ నుండి గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలులో 14 సీట్లకు ఎయిర్ కండిషన్ సౌకర్యాలను దక్షిణ మధ్య రైల్వేవారు ప్రవేశ పెడుతుంది. ఒక నెలరోజులపాటు ఈ పథకాన్ని పరిశీలించి ఫలితాలను వెల్లడిస్తారు. 5 రోజులకు ముందుగానే అడ్వాన్సు రిజర్వేషను చేసుకోవచ్చు. తిరుగు ప్రయాణం రిజర్వేషన్లు కూడా వున్నాయి.

ప్రత్యేక తెలంగాణా ప్రసక్తేలేదని కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ప్రత్యేక తెలంగాణాను రూపొందించే సమస్యలేదని నిన్న లోక్‌సభలో హోంమంత్రి శ్రీ చావన్ చేసిన ప్రకటనకు నేడు కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించినట్లు తెలియవచ్చింది.

రాష్ట్రంలో శాంతి, భద్రతలను కాపాడడానికి గట్టి చర్యలు తీసుకోవాలనికూడ సమావేశం అభిప్రాయపడింది.

తెలంగాణా ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి ఇందిరాగాంధీ యిచ్చిన హామీలను పూర్తిగా అమలు జరపాలని మంత్రివర్గం భావించింది.

ఉద్యోగులకు, ఆర్థికాభివృద్ధికి సంబంధించి వారి న్యాయమైన కోర్కెలను సరిచక్కదిద్దాలని, ప్రాంతీయ కమిటీ సమర్థవంతంగా పనిచేసేటట్లు చూడాలని మంత్రివర్గం అభిప్రాయపడింది

తెలంగాణా ప్రాంతీయ కమిటీకి చట్టబద్ధ అధికారాలు మంజూరు చేయడానికి మంత్రివర్గం సుముఖంగాలేదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

రాష్ట్ర విభజన కూడదని లోక్‌సభ సభ్యుల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

తెలంగాణా సమస్యపై నేటి లోక్‌సభలో జరిగిన చర్చలో ఆంధ్ర ప్రదేశ్‌నుండి తెలంగాణా ప్రాంతాన్ని విభజించాలనే వాదనను వ్యతిరేకించడంలో పార్టీ విభేదాలను విస్మరించి సభ్యులు ప్రసంగించారు. తెలంగాణా ప్రాంతం అభివృద్ధిని సభ్యులు ముక్తకంఠంతో కోరారు.

తెలంగాణా సమస్యపై చర్చ స్పీకరు శ్రీ సంజీవరెడ్డి సలహాపైన ప్రారంభమైంది. చర్చ ప్రారంభానికి ముందుగా శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ గత 12 యేండ్లుగా తెలంగాణా ప్రాంతానికి జరిగిన అన్యాయాల్ని దృష్టిలో ఉంచుకొని సమస్యా పరిష్కారానికి దోహదంచేసే రీతిలో సలహా యివ్వవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ యన్. జి. రంగా చర్చను ప్రారంభిస్తూ తెలంగాణా ప్రజల రక్షణల అమలును సాధించేందుకు తొందరపాటు విధానంలో రాజ్యాంగాన్ని సవరించ వలదని అన్నారు.

తెలంగాణా ప్రజాభీకంలో విశ్వాసాన్ని చూరగొనగల మంచి నాయకత్వాన్ని నెలకొల్పేందుకుగాను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేయాలని అన్నారు.

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి, ప్రత్యేకించి హోంమంత్రికి ప్రత్యేక బాధ్యత ఉన్నది. రక్షణల అమలులో వైఫల్యానికి కేంద్ర ప్రభుత్వాన్ని నిందించవలసి ఉన్నది. కేంద్ర నాయకులు తెలంగాణాకువెళ్ళి ప్రత్యేక తెలంగాణా కాంక్షించవలదని ప్రజలకువిజ్ఞప్తి చేయాలని, ఆ ప్రాంతం సాంఘికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయబడుతుందని హామీ యివ్వాలని శ్రీ రంగా తెలిపారు.

ముల్కీ నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పుయిచ్చినప్పట్నుంచి తెలంగాణాలోని వివిధ జిల్లాలో ఉద్యోగాల నంపిణీపై అన్నిపార్టీలు పెద్దమనుష్యులవ్వడం చేసుకోవాలని, అన్నిపార్టీలవారు ఆంధ్రప్రాంతప్రజల వద్దకు వెళ్ళి తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగాల కొరకు ప్రయత్నించవద్దని విజ్ఞప్తి చేయాలని శ్రీ రంగా సూచించారు.

శ్రీ యం. తిమ్మరాపు (కాం) ప్రసంగిస్తూ శ్రీ రంగా సమతూకమైన దృక్పథంతో మాట్లాడారని అభినందించారు.

ఆ ప్రాంత సమస్య ఆర్థికానికి. ఉద్యోగాలకు సంబంధించినది మాత్రమే కాదనీ, అభివృద్ధి జెందాలనే ఆకాంక్షతో కూడుకున్నదని అయన చెప్పారు.

12 యేండ్ల క్రితం రూపొందిన తెలంగాణా ఒప్పందం అమలుబాధ్యత అందరిపైన ఉన్నది. పరస్పర నిందలవలన ప్రయోజనం శూన్యం. ఓటాం కాలంనుంచి స్వార్థపరవర్గాలు సృష్టి అయ్యాయి. తెలంగాణాను వేరుగా ఉంచాలని, తద్వారా తమ స్వార్థ ప్రయోజనాలకు దానిని వినియోగించుకోవాలని స్వార్థపరవ్యక్తులు ప్రయత్నిస్తున్నారు అని శ్రీ రావు అన్నారు.

నిర్లక్ష్యం చేయడానికి వీలులేని దశకు ఈ సమస్య చేరుకున్నది. ఆంధ్రప్రదేశ్‌లో మొదటగా కాంగ్రెసు నాయకులు తమ ఇంటిని ఒక పద్ధతిలో చక్కబెట్టుకోవాలి. ఈ సమస్యను తక్షణమే ప్రధాని, తదితరులు చేపట్టాలని అయన విజ్ఞప్తి చేశారు.

తెలంగాణాను ఖర్చుచేయవలసిన డబ్బును ఎంత బకాయి ఉన్నదో కనుగొనడానికి ఒక హైకోర్టు న్యాయమూర్తిని నియమించాలని శ్రీ రావు సూచించారు.

శ్రీ జనార్దనరావు తోషీ (జనసంఘం) మాట్లాడుతూ ఆందోళన చెలరేగే వరకు ఆ సమస్యను ప్రభుత్వం పరిగణనలోకి ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.

జాతీయ భావాన్ని మనస్సులో పెట్టుకొని ఈ సమస్య పరిష్కరించాలని అయన కోరారు.

విద్యార్థుల, తదితరుల డిమాండ్లను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించాలని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం త్వరితంగా పూర్తయ్యేటట్లు చూడాలని అయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య (కాం) మాట్లాడుతూ ఆంధ్రరం ఒకటేనని భావం ప్రజలలో బలపడ్డప్పటి అత్యంతవరకూ ఏకత్వం సృష్టి కాకాలదని విశ్వసిస్తున్నానని అన్నారు.

అనేక త్యాగాల ఫలితం ఆంధ్రప్రదేశ్

అనేకమంది త్యాగాల ఫలితంగా రూపొందిన ఆంధ్రప్రదేశ్ విభజన రావడానికి ఎవరూ అంగీకరించరు అని అయన తెలిపారు.

పొరపాటు అపనమ్మకాలు లేకుండా సభ్యులు నిర్మొహమాటమైన అభిప్రాయాలను ప్రజల మధ్యలో నిర్మాణాత్మకమైన చర్చలు జరపడం ద్వారా సాధించాలని అయన తెలిపారు.

ఈ తర్యలు తీసుకొనక, ఈ సమస్యను కాంగ్రెసు ప్రతిష్టాసమస్యగా చేసినట్లయితే, శ్రీ నరసింహారావు మాటలు యోచనకాయని శ్రీరామమూర్తి హెచ్చరించారు.

శ్రీ విశ్వనాథం ప్రసంగం

ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు రాష్ట్ర నాయకత్వం యీ మార్పు తీసుకవచ్చేందుకు కేంద్ర నాయకులు పెనుకాడరాదని శ్రీ కె.వి.జి. విశ్వనాథం (ఇండి) ప్రసంగిస్తూ అన్నారు.

కాంగ్రెసులోని వివిధవర్గాలనుఒకటిగా, తీసుకరావడంకూడా అవసరమని అయన చెప్పాడు.

శ్రీ మదులిమాయే (యస్. యస్. పి.) మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రాంతాలకు ప్రాంతీయ పరిపాలనను మంజూరు చేసేందుకు వీలుగా రాజ్యాంగాన్ని మార్పు చేయకపోయినట్లయితే దేశం విచ్ఛిన్న మవుతుందని అన్నారు.

శ్రీ పి. గంగారెడ్డి (కాం) మాట్లాడుతూ 15 రోజుల లోపల కొన్ని నిర్దిష్టమైన తర్యలు తీసుకోకపోయిన పక్షంలో తెలంగాణాలోని పరిస్థితి అదుపుతప్పి పోతుందని హెచ్చరించాడు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలలో విశ్వాసాన్ని చూరగొన్న శ్రీ సంజీవరెడ్డి పరిష్కారమార్గాలకనుగొనాలనియనకోరాడు.

శ్రీ యం. నారాయణరెడ్డి (ఇండి) మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల ప్రజల ప్రయోజనాలను రక్షించడానికి రాజ్యాంగ పవరణద్వారా పార్లమెంటు కొన్ని అధికారాలను సంక్రమింప చేయకోవాలని అయన కోరాడు.

ఈ చర్చలో శ్రీయుతులు యస్. యం. కృష్ణ (పి.యస్.పి) కళాభవణ్ (కాం), తులసీదాస్ దాదన్, కె. కె. భట్టీ, కె. సూర్యనారాయణ (కాం), తదితరులు పాల్గొన్నారు.

గొప్ప ఉగాది కానుక ఏ మెర్రిట్* కుట్టు మెషీనైనా మీదే 15/- రూపాయలకే

(బాకీ సొమ్ము సులభ వాయిదాలలో)

ఇంకా సుందరమైన ఒక ఓవర్‌నైట్ బ్యాగ్ ఉచితం!

ప్రతి మెర్రిట్* కుట్టు మెషీన్‌తో పాటు నగదు చెల్లించి కొన్నా సరే లేక వాయిదా చెల్లింపు పరతులతో కొన్నా సరే



మీ సమీప సింగర్ షాపుకాని లేక అధికారం పొందిన వ్యాపారివద్దకుగాని త్వరగా వెళ్లండి.

ఆంధ్ర ప్రదేశ్‌లో 1969 ఏప్రిల్ 15 తేదీ వరకు మాత్రమే ఈ కానుక అమలు నందుండును.

సింగర్ - మంచి వస్తువులకు పుట్టినిల్లు!

సింగర్ కంపెనీయొక్క రెజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు. రెజిస్టర్డ్ వినియోగదారులు: సింగర్ సోయింగ్ మెషీన్ కంపెనీ.

కలకత్తా కాంగ్రెసు కార్యకర్తల కొట్లాట

కలకత్తా, ఏప్రిల్ 2

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యాలయం వద్ద రెండు గ్రూప్‌లకు చెందిన కాంగ్రెసు కార్యకర్తలు యీ రోజు ఉదయం కొట్టుకున్నారు.

ఈ కొట్లాటలో ఒక కాంగ్రెసు కార్యకర్త తీవ్రంగా గాయపడ్డాడు.

ఎన్నికలో కాంగ్రెసు ఓటమి కారణాలపై చర్చించేందుకు ఉద్రిక్త వాతావరణంలో జరిగిన కార్యవర్గ సమావేశం సందర్భంగా ఈ ఘర్షణ జరిగింది.

దాదాపు 200మంది తిరుగుబాటుకాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెసు భవన్ వద్దకుచేరి అతుల్యఘోష్ వ్యతిరేక నినాదాలు చేశారు. మురోవర్గానికి చెందిన కార్యకర్తలు కూడ అక్కడికివచ్చి అతుల్యఘోష్ అనుకూల నినాదాలు యివ్వటంలో కొట్లాట ప్రారంభమయింది.

రాష్ట్ర కాంగ్రెసు నాయకులు అన్నిపదవులకు రాజీనామా యివ్వాలని అతుల్యఘోష్ వ్యతిరేక ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

శ్రీ అతుల్యఘోష్ కార్యవర్గ సమావేశానికి హాజరు కాలేదు. అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేసే విషయమై చర్చించేందుకు కార్యవర్గ సమావేశం ఏర్పాటుచేశారు.

పెళ్ళి విరిగిపడి కార్మికుని మృతి

గుంటూరు టీ స్టాలు బావిలో

గుంటూరు, ఏప్రిల్ 1

ఇక్కడి ఆర్.టి.సి. బస్‌స్టాండు ముందు వున్న టీ స్టాలు అవరణలో దాని త్రవ్వుచుండగా పెళ్ళవిరిగి మీద పడటంవల్ల నిన్న ఉదయం 9½ గంటలకు అక్కడి కక్కడే పరాంకుశం రాములు అనే కార్మికుడు మరణించాడు.

మరణ వార్తను యజమాని గోప్యంగా వుంచాడు. తోటి కార్మికులు ఈ విషయాన్ని మరణించిన కార్మికుని బంధువులకు తెలుపగా వారు పగలు 12½ గంటలకు పాతగుంటూరు పోలీసుస్టేషన్‌కు తెలిపారు.

పోలీసువారు వెంటనే రాకుండా సాయంత్రం 6 గంటలవరకు కాలం గడిపి ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్ళారు. దాని నుండి యజమాని శవాన్ని బయటకు తీసి వుంచారు. పోలీసులు వచ్చి దానిని పోస్టుమార్టమ్‌కు పంపారు. కేసు లేకుండా చూడాలని యజమానితో పోలీసులు కుమ్మక్కు అయినట్లు తెలియ వచ్చింది.

ఆకాశవాణి ఉద్యోగులచే జీతాల నిరాకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

మూలవేతనంలో కలుపుకున్న కలుపు నందుకు విరసనగా దాదాపు 2,500 ఆకాశవాణి ఉద్యోగులు నేడు జీతాలు తీసుకోవడానికి నిరాకరించారు. ఈ విషయాన్ని వారి యూనియన్ కార్యదర్శి శ్రీ అశోక్ బజాజ్ నేడు తెలియజేశారు.

బ్రాడ్ కాస్టర్స్, టెలికాస్టర్స్ గిల్డ్ ఆకాశవాణి కళాకారుల బృందం యిచ్చిన జీతాల నిరాకరణ పిలుపును బలపర్చాయని, బజాజ్ చెప్పారు.

జీతాలు తీసుకోనందువల్ల ఉత్పన్నమైన పరిస్థితిని పర్యవేక్షించేందు అఖిలభారత ఆకాశవాణి నాయకులమధ్య సమావేశాన్ని ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ ఏర్పాటు చేశారు. సమావేశం రేపు జరుగుతుంది.

భారత్-మంగోలియాల ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 1

భారత్-మంగోలియాల మధ్య యిప్పుడున్న సాంస్కృతిక వాణిజ్య ఒప్పందాలను తరిగి పొడిగించేందుకు మంగోలియా సిద్ధంగా వున్నట్టు తెలుస్తున్నది.

ఈ విషయం భారతదేశం, మంగోలియా ప్రతినిధుల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలలో పెట్టడైంది. భారత ప్రభుత్వం తరపున విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్ కౌల్ నాయకత్వాన వున్న ప్రతినిధివర్గం మంగోలియా తరపున విదేశాంగశాఖ ఉపమంత్రి జర్గాల్ పై కాని నాయకత్వానవున్న ప్రతినిధి వర్గం మధ్యలో పాల్గొన్నాయి.

రైతాంగ, విద్యుత్తు, ఎక్సిమాసియా సమస్యలపై యీ రెండు ప్రతినిధివర్గాలు కూలంకషంగా చర్చించాయి. సాంస్కృతిక వాణిజ్య ఇరుదేశాలమధ్య స్నేహ సంబంధాలగురించి చర్చించినట్లు తెలుస్తోంది.

మధ్యప్రదేశ్ మంత్రివర్గ నిర్మాణ సమస్య

ప్రధానమంత్రితో చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

మధ్యప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు శ్రీ సి. నీతిరాజ్‌సింగ్ నాయకత్వాన నిన్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని, ప్రోగ్రెసివ్ లెజిస్లేటర్ల సహాయంతో మధ్య ప్రదేశ్ లో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయుటకు అనుమతించవలసిందిగా కోరారు.

అంతేకాదు వారిని మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలని స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేథీ సూచించారు. ఉపమంత్రి శ్రీ భానూప్రతాప్ సింగ్ మిశ్రమప్రభుత్వం ఏర్పాటును వ్యతిరేకించారు.

పార్టీ మార్పిడిదారులు ఏ రాష్ట్రంలో నున్నా, వారివిషయంలో పార్టీనాయకత్వం ఒకేవిధమైన వైఖరిని అనుసరించాలని శ్రీ ప్రకాష్ అన్నారు. మిశ్రమ మంత్రివర్గాల ఏర్పాటు పార్టీ మార్పిడిలకు ఎక్కువ అవకాశం యిస్తుందన్నారు.

ఈ విషయాన్ని గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఎరిగివున్నదని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పినట్లు తెలుస్తున్నది.

నిన్న ఉదయం భోపాల్ వెళ్ళిన యం. పి. ముఖ్యమంత్రి శ్రీ శుక్లా తిరిగి ఢిల్లీ వచ్చారు. మిశ్రమ మంత్రివర్గ ఏర్పాటు గురించి కేంద్ర నాయకులతో చర్చలు జరుపుతారు. ఆయనతోబాటు పి. యల్. జి. సభ్యులు ఢిల్లీవచ్చారు.

యస్. కె. పాటిల్ ప్రత్యర్థి : వివరణ

బొంబాయి, ఏప్రిల్ 1

బనస్కాంత లోక్‌సభ నియోజక వర్గంనుండి ఎన్నికలో పోటీ చేస్తున్న శ్రీ యస్. కె. పాటిల్‌కు వ్యతిరేకంగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె అనుచరులు ఇండిపెండెంట్ అభ్యర్థిగా తన చేత పోటీ చేయిస్తున్నారని వచ్చిన వార్తలను ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ హిమ్మత్ సింగ్ ఖండించారు.

ఈ ఎన్నికలో పోటీ చేయాలనే రాజకీయ పార్టీ ప్రోత్సహంతో కాని ప్రధాన మంత్రి ప్రోత్సహితో కాని తాను పోటీ చేయటం లేదని పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ సింగ్ అన్నారు.

దొడ్డిదారిద్వారా లోక్‌సభలో శ్రీయస్. కె. పాటిల్‌ను ప్రవేశ పెట్టేందుకు గుజరాత్ కాంగ్రెసువారు దివాళాకోరు వివాదాన్ని అవలంబించిరని అన్నారు. గుజరాత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలోను, నాయకులలోను పెద్ద సంక్షోభం త్వరలో వస్తుందని శ్రీ సింగ్ చెప్పారు.

సామాన్యులు ప్రమోషనాలను కోరేందుకు శ్రీ పాటిల్‌వంటి అభివృద్ధి నిరోధక శక్తులతో పోరాడేందుకు తను ఈ ఎన్నికలో పోటీచేయాలని నిర్ణయించుకున్నానని ఆయన తెలియ చేశారని తను ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నప్పటికీ స్వతంత్ర, కాంగ్రెసుపార్టీలు మినహా మిగతా పార్టీలు నన్ను బలపరుస్తున్నాయి. కాంగ్రెసు స్వతంత్రపార్టీకి చెందిన కొంతమంది స్థానిక నాయకులు కూడ నన్ను బలపరిచేందుకు హామీఇచ్చారు అని శ్రీ హిమ్మత్‌సింగ్ తెలియచేశారు.

ఎ. పి. జైన్ నాయకత్వాన ఇరిగేషన్ కమిషన్

లోక్‌సభలో శ్రీ కె. యల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ ఏప్రిల్ 1

భారత దేశంలోవున్న నీటి వనరులను వినియోగించుకునేందుకు అవసరమయిన భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించేందుకు, ఇప్పటివరకు సాధించిన విజయాలను సమీక్షించేందుకు మాజీ ఆహారశాఖ మంత్రి శ్రీ ఎ. పి. జైన్ నాయకత్వాన ఇరిగేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేయటం జరుగుతుంది.

ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో ఇరిగేషన్, విద్యుత్శక్తిశాఖ మంత్రి శ్రీ కె. యల్. రావు తెలియచేశారు. ఇరిగేషన్ కమిషన్‌లో యింకా ప్రణాళికా సంఘానికి చెందిన డాక్టర్. యస్. ఆర్. సేన్ ఉత్తర, పశ్చిమ మండలాలకు చెందిన ఇంజనీర్లు, వ్యవసాయ నిపుణులు వుంటారు.

భారతదేశంలో విద్యుత్శక్తి ఉత్పత్తికి ఎక్కువ వ్యయం అవడానికుగల కారణాలను పరిశీలించేందుకు ఏర్పాటుచేసే కమిటీకి అమెరికా నిపుణులు సహాయంచేస్తారని శ్రీ రావు తెలియచేశారు. అదనపు గ్రాంట్ల కొరకు అంతకుముందు యిరిగేషన్ మంత్రి శ్రీ రావు ప్రవేశ పెట్టిన బిల్లుపై తర్జనభర్జనగా అడిన ఈ విషయాలను తెలియ చేశారు. కొద్దిపాటి తర్జన అనంతరం బిల్లును సభ ఆమోదించింది.

ఇరిగేషన్, విద్యుత్శక్తి ప్రాజెక్టుల స్థాపనలో భారత్ సాధించిన అనుభవాన్ని యితర దేశాలు తెలుసుకునేందుకు కన్సల్టెన్సీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది అని శ్రీ కె. యల్. రావు అన్నారు.

ట్రిబ్యునల్‌కు నివేదించేముందు కృష్ణా-గోదావరి జలాల సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకునేందుకు మరో ప్రయత్నం చేయటం జరుగుతుందని ఆయన తెలియచేశారు. నర్మదా జలాల విషయమై కూడ మరో ప్రయత్నం చేయటం జరుగుతుంది.

జాతీయ ప్రాముఖ్యత గల నాగార్జునసాగర్ రిజర్వాయర్ మొదలయిన వాటిని కేంద్రం తీసుకోవాలనివర్తలోపాల్గొన్న శ్రీ గంగారెడ్డి సూచించారు.

తెలంగాణాలోని ఇరిగేషన్, విద్యుత్శక్తి పథకాలకు ప్రాధాన్యతను యివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రమోషన్లపై విద్యాశాఖ డైరెక్టర్ సర్క్యులర్

హైదరాబాద్ ఏప్రిల్ 1

రాష్ట్ర పరిస్థితి అస్తవ్యస్తంగా వున్న దృష్ట్యా పాఠశాలల్లో సాంవత్సరిక పరీక్షలు జరుపలేనిచోట్ల ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు క్లాసు పరీక్షలుమూడు నెలల ఆపు నెలల పరీక్షల మార్కులను చూసి విద్యార్థులను పైతరగతులకు ఎంపికచేసినట్లు అన్ని ఉన్నత పాఠశాలలకు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టర్ నేటి సర్యాహ్నం సర్క్యులర్‌లు ఎంపారు.

విద్యార్థుల ప్రమోషన్లు నెలవారీ, మూడు నెలల, అర్థసంవత్సర పరీక్షలనుబట్టి సాంవత్సరిక పరీక్షలు నిర్వహించలేనిచోట జరుగుతాయి. ప్రయివేటు మేనేజిమెంటు పాఠశాలలు పరీక్షలు వాయిదావేసికోవచ్చు. లేదా ఆయామార్కులనుబట్టి ఉత్తీర్ణులుగాచేయవచ్చునని ఉత్తర్వులివ్వబడ్డాయి.

కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు ప్రశ్నపత్రాలను చించిపారవేయడమో లేదా కాల్చి పారవేయడమో చేశారు. ప్రత్యేక తెలంగాణా ఏర్పడేవరకు విద్యార్థులకు పరీక్షలకు హాజరు కావడంగాని, పాఠశాలలకు వెళ్ళడం గాని జరుగరాదని విద్యార్థిసంఘాలు పిలుపిచ్చాయి. ఆ పిలుపు మేరకు అనేకమంది విద్యార్థులు సాంవత్సరిక పరీక్షలకు హాజరుకావడంలేదు.

తూర్పు పాక్‌లో కార్మిక సంఘాల నిషేధం: సైనిక నియంత ఉత్తర్వు

క్రిష్ణనగర్, ఏప్రిల్ 1

తూర్పుపాక్‌లో వర్కర్ల యూనియన్లు, ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యకలాపాలపై అంక్షవిధిస్తూ పాక్‌లోని సైనిక ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసినట్లు తెలియ వచ్చింది.

అయూబ్ పాలనలో నిబంధనల ప్రకారం నని చెప్పబడిన మొత్తం ఫ్యాక్టరీల కార్మికులు సెలవురోజుల్లో కూడా పనిచేయాలని ఆదేశాలు జారీచేయబడ్డాయి.

రావల్పిండిలోని అధ్యక్ష భవనం నుండి అయూబ్ కొండరాష్ట్రం స్వంత రాజధాని పట్టణం సయిదూషరీఫ్‌కు తన మకాంను మార్చారు. అక్కడి ఆయన మూడు వారాలు వుంటారు.

ఆ తరువాత పాక్‌కు కొత్త రాజధానిగా నిర్మాణంలో వున్న ఇస్లామాబాద్‌లో వుంటారని అనుకుంటున్నారు.

అధ్యక్షునికి సలహాదారులు

దేశపరిపాలనలో తనకు తోడ్పాటుగావుండే నిమిత్తం పౌర మంత్రి మండలిని లేదా సలహాదారులను జనరల్ యాహ్యాఖాన్ నియమించుకుంటారని తెలియ వచ్చింది. వారి పేర్లు రెండురోజుల్లో ప్రకటించ బడుతాయని భావిస్తున్నారు.

అయూబ్ అవలంబించిన పద్ధతులు విదేశాంగ విధానం వుంటుందని పాకిస్తాన్ టైమ్సు, దౌత్య సంబంధాల విలేకరి నేడు పేర్కొన్నారు. తన మౌలిక విధానాల్లో ఏ విధమైన మార్పు వుండబోదని ప్రత్యేకంగా అగ్రరాజ్యాలకు సూచన ప్రభుత్వం హామీ యిచ్చిందని ఆ విలేకరి పేర్కొన్నారు.

బ్లాక్ మార్కెటీర్లు దొంగ నిల్వదారులు, ఆపనితీ ఎదురుకు కఠినంగా శిక్షించేందుకు సైనిక చట్టంక్రింద కొన్ని సెక్షన్లు రూపొందించారు.

6 గురు మరణం

పాక్‌లో సైనిక శాసనం విధించిన అనంతరం ఆరుగురు చనిపోయినట్లు 80 మందికి పైగా అరెస్టు చేసినట్లు అధికార రీత్యా ప్రకటించారు.

హోటల్ ఉద్యోగుల పని పరిస్థితుల పరిశీలనకు కమిటీ

హైదరాబాదు, ఏప్రిల్ 1

హోటళ్ళు, రెస్టారెంట్లలో వుండే ఉద్యోగుల బాగోగులను పరిశీలించి వారి వేతనాలపై ప్రభుత్వానికి సలహా లివ్వేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేతనాల కమిటీని నియమించింది. ఈ కమిటీకి మాజీ ఎం. ఎ. ఎస్. అధికారి శ్రీ ఎస్. వీరస్వామి నాయుడు అధ్యక్షుడుగా వుంటారు.

విజయవాడలోని జిల్లా లేబరు ఇన్‌స్పెక్టరు ఈ కమిటీకి ఎక్స్ అఫిషియో కార్యదర్శిగా వుంటారు.

హైదరాబాద్ నగరంలోనే దీని ప్రధాన కార్యాలయం. వుంటుంది. 4 నెలలలోపు ఈ కమిటీనివేదికను ప్రభుత్వానికి సమర్పించాలి.

కుమారి లంక అన్నపూర్ణాదేవి నృత్యప్రదర్శన

విజయవాడ, ఏప్రిల్ 2

కుమారి లంక అన్నపూర్ణాదేవి కూచిపూడి తదితర భరతనాట్య ప్రదర్శన ఆదివారం సాయంత్రం విజయవాడ పాతబస్టీరోడ్‌లోని కాన్వెంట్ స్కూలు ఆవరణలో జరిగింది. 'ఆంధ్ర సాంస్కృతికసమితి విజయవాడ' వారి ఆధ్వర్యాన జరిగిన ఈ నృత్యప్రదర్శన వేల సంఖ్యలో హాజరైన ప్రేక్షకులను ఎంతగానో ఆహ్లాదపరచింది. (వి. వి.)

ప్రపంచ శాంతికి "నాటో" బెదర

సోవియట్ అల్జీరియాల సంయుక్త ప్రకటన

అల్జీర్స్, ఏప్రిల్ 1

మధ్యధరాసముద్రంలో "నాటో"సైన్యాలు పుండటం ప్రపంచశాంతికి భంగకరమని సోవియట్, అల్జీరియాలు నేడు ఒకసంయుక్త ప్రకటనను విడుదల చేశాయి

ఈ ప్రాంతంలో సైనిక స్థావరాలు ప్రపంచశాంతికి ప్రమాదకారిగా వుంటాయని సోవియట్ అధ్యక్షుడు నికోలాయ్ పోడ్గోర్నీ, అల్జీరియా ఎక్కడన ముగింపు సందర్భంగా విడుదలైన ప్రకటనలోపుంది.

వియత్నాంకు అణుబోదిత విమాన వాహక నౌక

సైగాన్, ఏప్రిల్ 2

వియత్నాం యుద్ధంలో అణుబోదితవిమాన వాహక అమెరికా నౌకను ప్రవేశపెట్టింది. 1950-53లో జరిగిన కొరియాయుద్ధంలో 43,829 మంది అమెరికా సైనికులు మరణించారు. అంతకన్నా ఎక్కువ సంఖ్యలో వియత్నాం యుద్ధంలో మరణించడంలో అణుబోదిత విమాన వాహక నౌకను ప్రవేశపెట్టింది.

యుద్ధంలో 7 50 000 పౌరులు మరణించారని, 1961 జూన్ ఒకటవ తేదీనుండి వారానికి నగటున 1700 మంది తమపోయారని అనధికార లెక్కలు తెలుపుతున్నాయి

ఈ విమాన వాహక నౌక తొలిసారిగా యుద్ధ రంగంలోకి నిన్న విమానాన్ని పంపింది. ఇది ప్రపంచంలోకల్లా పెద్దదనీ ఇందులో అణుబాంబు నిల్వలు, సంప్రదాయక ఆయుధాలున్నాయని విలేకరి ఒకరు చెప్పారు.

ఉచిత న్యాయసలహా కమిటీ

విజయవాడ బారేచే ఏర్పాటు

విజయవాడ, ఏప్రిల్ 2

ఉచితంగా పేదలకు తెలుగు విషయమై న్యాయసలహాలు ఇచ్చేందుకు విజయవాడ బార్ అధ్యర్యాన లాయర్ల కమిటీకి నిన్న సాయంత్రం ప్రిన్సిపల్ సబార్డినేట్ జడ్జి శ్రీ వి. సేషుమాధవరావుప్రారంభోత్సవంచేశారు.

కృష్ణా సబ్‌కలెక్టర్ శ్రీ నాగరత్నం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఈ కమిటీ సమర్థవంతంగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించే విషయమై తగు సూచనలు చేశారు.

యువకులు ఉత్సాహవంతులు అయిన లాయర్లందరూ ఈ కమిటీలోచేరి సేవ చేయాలన్నారు.

ఈ కమిటీ ప్రతిఆదివారం సాయంత్రం 5 గంటలనుండి 7 గంటలవరకు పనిచేస్తుందనీ వచ్చేఆదివారం కమిటీ తన మొదటి సమావేశాన్ని జరుపుతుందని, ఇప్పటికి 20 మంది లాయర్లు ఈకమిటీలో ఉండటానికి అంగీకరించారనీ మరికొందరు ముందుకు వస్తున్నారని విజయవాడ బార్ ప్రతినిధి ఒకరు విశాలాంధ్ర విలేకరికి తెలియపరిచారు

రూపాయలు పెడజల్లి ఆనందాలు పండించిన చిత్రం!

నేడు బ్రహ్మాండమైన ఉదయం ఆటతో ప్రారంభం విడుదల!

N.N.సిప్పీ సమర్పించు జెమినీవారి

సత్యభామ

కలర్ [జెమినీ]

కోట్లరూపాయలకు పైగా ఖర్చుచేసి నిర్మించిన మహత్తర గొప్పచరిత్రం!

విజయవాడ రేష్మా మహల్ గుంటూరు నాజ్ అమ్మర్ రాజమండ్రి అప్సర కాకినాడ కల్పన

3-4-5-6 తేదీల్లో ఉదయం ఆటలుగలవు

తెరమీద.. రాజేంద్రకుమార్-వహీదా రెహమాన్-శశికళ-హెలెన్ ఆగా & మెహమూద్ 25 మంది బ్రహ్మాండతారలు 1000 మందికిపైగా నటీనటులు పాల్గొన్న చిత్రం!

తెరవెనుక- కథ-K.రామారావు స్క్రీనప్లే-P.D.సెనాయ్ సంభాషణలు-వైరాట్ మీరాజ్ చరణ్‌జీత్‌సింగ్ పాటలు-శకీల్ జైపురి. H.S.బిహారి-ఇందీవర్-కిరణ్ కళ్యాణ్జీ- భాయీదర్శకుడు K.H.కపాడియా సంగీతం శంకర్-జైకిషన్ దర్శకత్వం K.S.వాసన్ శ్రీవెంకటరమణ కాలేజ్

'అతిత్వరలో! విశాఖపట్టణం — వాణీ మహల్ ★ నెల్లూరు — ? ? ?

విశాలాంధ్రలో.... విజయఢంకా మ్రోగిస్తున్న నవరస భరిత చిత్రరాజము

2 వ వారం

వి.జి.డి.ప్రొడక్షన్స్ వారి

ఛలో మద్రాసు

దర్శకత్వం. యస్.డి.లాల్

నిర్మాత సి.యస్.రాజు

డిస్ట్రిబ్యూటర్స్ ఆంధ్ర:రాయల ఫిలిమ్స్ కడప:జయలక్ష్మి పిక్చర్స్ నైజాం:దివ్యదత్త ఫిలిమ్స్ (Present) మైసూరు:సదరన్ మూవీస్ తూర్పుగోదావరి జిల్లా కంట్రోలర్స్: పోలాప్ ఫిలింస్ రాజమండ్రి

VIJAYA

నిన్నటి తరువాయి

సుందరాంగుడు-యువరాజు ప్రతాప్ కి సుజాతవంటి కన్య ప్రేయసి కావడం అనని భాగ్యం అని అభినందించాడు. కానీ యువరాజు తాను సుజాతను ఎన్నడూ ప్రేమించలేదనీ, ఆమెను ఒక కళామూర్తిగా మాత్రమే ఆరాధించానని అన్నాడు అతని మాటలకు సుందరాంగుడు ఆశ్చర్యపోయాడు. యువరాజుకు ప్రేయసి కానున్న ఆ అదృష్ట వంతురాలెవరా అని ఆలోచించసాగాడు

యువరాజుతో సుందరాంగుడు కూడా బయలుదేరాడు బందిపోటు దొంగల అన్వేషణలో సహాయ పడడానికి. * * *

బందిపోటు దొంగల స్థావరానికి దగ్గరనే వున్న అడవిలో యువరాజు తన సిబ్బందితో విడిశాడు. పరిసరాలు పరిశీలిస్తుండగా గొర్రెలను కాస్తున్న 'చంపను చూశాడు తొలి చూపులోనే అతని నాకర్షించిందామె. చంపతో పరిహాసమాడబోయి చెంపదెబ్బ తిన్నాడు ప్రతాప్. * *

ప్రతాప్ తన సిబ్బందితో తమకు చేరువలో బసచేసిన సంగతి తెలిసిన మంగూ అతనిని ఎదుర్కొన్నాడు ఇద్దరి మధ్య భీకరమైన పోరాటం జరిగింది. పోరాటంలో కాలుజారి శిఖరాగ్రంనుంచి క్రింద పడిపోయాడు యువరాజు ప్రతాప్. ఇక చూడండి!

సురేష్ మూవీస్ సమర్పించు

బొమ్మలు చెప్పిన కథ

నవయుగ ఎంటర్ NVKR

రచయిత జి.విశ్వనాథం దర్శకత్వం డి.రామానాయుడు

రేపే విడుదల!

విశాలాంధ్ర పత్రిక పక్షాన ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేమూరి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర అర్టుప్రింటర్స్. విజయవాడ-4.